జాతీయ తెలుగు దినపత్రిక
# ప్రజాపాలన
NEWS IS RIGHT
Published from Hyderabad, Vishakhapatnam, Vijayawada*
https://prajapalana.com/epaper.php

చదవండి... చదివించండి... చందాదారులుగా చేరండి...
జాతీయ తెలుగు దినపత్రిక
ప్రజాపాలన
న్యూస్ ఈజ్ రైట్
6-2-29/3/12, 3వ అంతస్థు,
దౌలత్ ప్లాజా, లక్డీకాపూల్, హైదరాబాద్ - 004
వివరాలకు సంప్రదించండి : 8886022523

సంపుటి 15 సంచిక 166 విశాఖపట్నం | బుధవారం 02 మార్చి 2022 | 8 పేజీలు | వెల : 5.00

## ఉక్రెయిన్ సంక్షోభంపై..
# మోడీ ఆవేదన

ఢిల్లీ: ఉక్రేయిన్‌పై రష్యా దాడుల నేపథ్యంలో అక్కడి భారత ప్రజలను తరలించేందుకు కేంద్ర ప్రభుత్వం పలు చర్యలు తీసుకుంటోంది. ఈ క్రమంలో ప్రధానమంత్రి నరేంద్ర మోడీ.. రొమేనియా ప్రధానమంత్రి నికోలే-ఇయోనెల్ సియుకాతో భేటీ అయ్యారు. వీసాలు లేకుండా రొమేనియా ద్వారా భారతీయ పౌరులను తరలించడానికి వీలు కల్పించినందుకు ప్రధాని మోడీ నికోలే-ఇయోనెల్ సియుకా కు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా ఉక్రెయిన్‌లో కొనసాగుతున్న హింస, మానవ హక్కుల ఉల్లంఘనపై ఆవేదన వ్యక్తం చేశారు. ఈ భేటీ గురించి ప్రధానమంత్రి కార్యాలయం

### రొమేనియా పీఎంతో కీలక భేటీ..



సోమవారం సాయంత్రం ప్రకటనను విడుదల చేసింది. గత కొన్ని రోజులుగా ఉక్రెయిన్ నుంచి భారతీయ పౌరులను తరలించడంలో రొమేనియా అందించిన సహాయం మరువలేనిదన్నారు. వీసాలు లేకుండా రొమేనియాలోకి ప్రవేశించడానికి భారతీయ పౌరులను అనుమతించడం, ప్రత్యేక విమాన సర్వీసులను నడిపేలా చర్యలు తీసుకోవడంపై నికోలే-ఇయోనెల్ సియుకాను ప్రధాని మోడీ అభినందించారు. ఈ భేటీలో ఉక్రెయిన్‌లో కొనసాగుతున్న హింసపై ప్రధాని ఆవేదన వ్యక్తం చేశారు. ఆధిపత్యం కోసం కాకుండా.. శాంతియుత చర్చలు ద్వారానే సమస్య పరిష్కారం అవుతుందని ప్రధాని మోడీ అభిప్రాయ పడ్డారు. దేశాల సార్వభౌమాధికారం, ప్రాదేశిక సమగ్రతను గౌరవించడం ముఖ్యమని పునరుద్ఘాటించారు. భారతీయ పౌరుల తరలింపు ప్రయత్నాలను పర్యవేక్షించేందుకు రోమానియాకు ప్రత్యేక ప్రతినిధిగా పౌర విమానయాన శాఖ మంత్రి జ్యోతిరాదిత్య ఎం. సింధియాను నియమించడంపై (మిగతా 2లో..)

# వైభవంగా శైవక్షేత్రాలు



అమరావతి: మహా శివరాత్రి పర్వదినం సందర్భంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని శివాలయాల్లో సందడి నెలకొన్నది. రాష్ట్రంలోని ప్రధాన శైవక్షేత్రమైన శ్రీశైలంలో భక్తులు పోటెత్తారు. తెలుగు రాష్ట్రాలతోపాటు పరిసర రాష్ట్రాల నుంచి భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు రాకుండా అధికారులు చర్యలు చేపట్టారు. అమరావతిలోని అమరేశ్వర దేవాలయం ఆధ్యాత్మిక శోభతో అలరారుతున్నది. మహా శివరాత్రి సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించి తెల్లవారుజాము నుంచే కృష్ణానది తీరంలో భక్తులు పుణ్యస్నానాలు ఆచరించారు. బాలచాముండిక సమేతంగా అమరేశ్వరుడిని దర్శించుకునేందుకు భక్తులు బారులు తీరారు. కర్నూలు జిల్లాలోని ప్రముఖ శివక్షేత్రమైన శ్రీశైలం ఆధ్యాత్మిక శోభను సంతరించుకున్నది. మహా శివరాత్రి సందర్భంగా తెలుగు రాష్ట్రాలతోపాటు దేశం నలుమూలల నుంచి పెద్ద సంఖ్యలో భక్తులు తరలివచ్చారు. శివభక్తులు పుణ్యస్నానాలు ఆచరించి భ్రమరాంబ, మల్లికార్జున స్వామి వార్లను దర్శించుకున్నారు. తొలుత అర్చకులు ప్రత్యేక పూజలు నిర్వహించగా, సాయంత్రం నందివాహన సేవ నిర్వహించనున్నారు. రాత్రి 10 గంటలకు లింగోద్భవకాల ఏకాదశ రుద్రాభిషేకం నిర్వహించి అమ్మవారిని కిరీటం అలంకరిస్తారు. అనంతరం 12 గంటలకు పరమేశ్వర మహాశివరాత్రి బ్రహ్మోత్సవ కల్యాణోత్సవం జరుపుతారు. మహా శివరాత్రి వేడుకల సందర్భంగా శ్రీశైలంలో పాగాలంకరణకు ప్రత్యేక విశిష్టత ఉన్నది. శైవక్షేత్రాల్లో మరెక్కడా జరగని విధంగా విశిష్టసేవ శ్రీశైలజ్యోతిర్లింగమూర్తికి మూడు తరాలుగా చేపడుతున్నారు. ప్రకాశం జిల్లా హస్తినాపురానికి చెందిన పృథ్వీ వెంకటేశ్వర్లు అనే చేనేత కుటుంబం మూడు తరాలుగా శ్రీశైల మల్లన్నకు తలపాగాను అలంకరిస్తున్నది. ఏడాదిపాటు దీక్షలో ఉండి రోజుకు ఒక మూర చొప్పున 365 రోజులు పాగా వస్త్రాన్ని నేస్తారు. స్వామివారి కల్యాణం సందర్భంగా అలంకరించేందుకు పృథ్వీ వెంకటేశ్వర్లు కుటుంబం ఈ తలపాగాను సోమవారం నాడు ఆలయం అధికారులకు అందజేశారు. మహా శివరాత్రి సందర్భంగా కోటప్పకొండలోని శ్రీ త్రికోటేశ్వర స్వామి ఆలయానికి పెద్ద సంఖ్యలో (మిగతా 2లో..)



## రష్యా దాడిలో భారతీయ విద్యార్థి మృతి..
### ధృవీకరించిన విదేశాంగ శాఖ

ఉక్రెయిన్‌లోని ఖర్కీవ్‌పై రష్యా చేస్తున్న కాల్పుల్లో భారతీయ విద్యార్థి ఒకరు మృతి చెందారు. మృతుడు కర్నాటకకు చెందిన నవీన్‌గా గుర్తించారు. నవీన్ ఉక్రెయిన్‌లో వైద్య విద్యను అభ్యసిస్తున్నాడు. ఈ మృతిని భారత విదేశాంగ శాఖ కూడా ధృవీకరించింది. నవీన్ కుటుంబీకులతో తాము సంప్రదింపులు జరుపుతున్నామని భారత విదేశాంగ శాఖ పేర్కొంది. 'ఖార్కివ్‌లో జరిగిన కాల్పుల్లో భారతీయ విద్యార్థి ఈ ఉదయం మృతి చెందాడు. తీవ్ర విచారం వ్యక్తం చేస్తూ ఈ విషయాన్ని ధృవీకరిస్తున్నాం. వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తున్నాం. (మిగతా 2లో..)

## అన్ని లక్ష్యాలు నెరవేరే వరకు యుద్ధం కొనసాగుతుంది : రష్యా



మాస్కో : ఉక్రెయిన్‌పై యుద్ధాన్ని ఇప్పట్లో ఆపేది లేదని రష్యా తెగేసి చెప్పింది. అన్ని లక్ష్యాలు నెరవేరే వరకు ఈ యుద్ధం కొనసాగుతుందని ప్రకటించింది. ఆరో రోజు జరిపిన దాడుల్లో ఉక్రెయిన్‌లోని ఖార్కివ్ నగరం భీతావహంగా మారిన నేపథ్యంలో రష్యా రక్షణ మంత్రి సెర్గీ లవ్‌రోవ్ మంగళవారం ఈ ప్రకటన చేశారు. యూరోపు నుంచి అణ్వాయుధాలను అమెరికా ఉపసంహరించాలని రష్యా విదేశాంగ మంత్రి సెర్గీ లవ్‌రోవ్ డిమాండ్ చేశారు. లక్ష్యాలు నెరవేరే వరకు ఉక్రెయిన్‌లో సైనిక కార్యకలాపాలు కొనసాగుతాయని చెప్పారు. ఫిబ్రవరి 24 నుంచి ప్రారంభమైన యుద్ధం తీవ్ర స్థాయికి చేరింది. ఉక్రెయిన్‌లోని రెండో అతి పెద్ద నగరం ఖార్కివ్‌పై రష్యా సేనలు క్షిపణులను ప్రయోగించాయి. ఈ నగరంపై జరిగిన కాల్పుల్లో ఓ భారతీయ విద్యార్థి ప్రాణాలు కోల్పోయారు. ఈ విషయాన్ని మంగళవారం భారత దేశ విదేశీ వ్యవహారాల మంత్రిత్వ శాఖ ధ్రువీకరించింది. ఉక్రెయిన్‌లో చిక్కుకున్న భారతీయులను సురక్షితంగా ఆ దేశం విడిచిపెట్టడానికి అవకాశం కల్పించాలని రష్యా, ఉక్రెయిన్ రాయబారులను విదేశాంగ శాఖ కార్యదర్శి కోరనున్నారు. ఇదిలావుండగా, ఉక్రెయిన్‌పై రష్యా యుద్ధంలో చేరాలనే యోచన లేదని బెలారస్ అధ్యక్షుడు అలెగ్జాండర్ లుకషెంకో మంగళవారం చెప్పారు. తమ గడ్డపై నుంచి రష్యా సేనలు ఉక్రెయిన్‌పై దాడికి పాల్పడుతున్నాయనే ఆరోపణలను ఖండించారు. ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలెన్‌స్కీ మంగళవారం యూరోపియన్ పార్లమెంటును ఉద్దేశించి ప్రసంగిస్తారని స్పీకర్ ప్రకటించారు.

## కేంద్రమంత్రి జయశంకర్‌కు చంద్రబాబు లేఖ



అమరావతి: కేంద్రమంత్రి జయశంకర్‌కు టీడీపీ అధినేత చంద్రబాబు లేఖ రాశారు. ఉక్రెయిన్‌లోని ఏపీ విద్యార్థులకు సాయం చేయాలని చంద్రబాబు కోరారు. 1,481 మంది వివరాలను కేంద్రమంత్రికి చంద్రబాబు పంపించారు. ప్రస్తుతం బుకారెస్ట్, బుడాపెస్ట్ నుంచే విద్యార్థుల తరలింపు జరుగుతోంది. స్లోవాకియా, మల్దోవ్స్, పోలాండ్‌ల నుంచి ప్రత్యేక విమానాలు నడిపి.. విద్యార్థులను తీసుకురావాలని చంద్రబాబు కోరారు.

## ఏపీ కేబినెట్ భేటీ మార్చి 7కి వాయిదా


అమరావతి: మార్చి 3న జరగాల్సిన రాష్ట్ర మంత్రివర్గ సమావేశం మార్చి 7కు వాయిదా పడింది. దివంగత మంత్రి గౌతమ్‌రెడ్డి పెద్ద ఖర్మ దృష్ట్యా వాయిదా నిర్ణయం తీసుకున్నారు. అయితే అసెంబ్లీ సమావేశాలు మాత్రం ముందుగా నిర్ణయించిన ప్రకారం మార్చి 7న ప్రారంభం కానున్నాయి. తొలి రోజు గవర్నర్ ప్రసంగం పూర్తి కాగానే.. మంత్రివర్గ సమావేశం నిర్వహిస్తారు.

## వైఎస్ జగన్ మహా శివరాత్రి శుభాకాంక్షలు



అమరావతి: మహా శివరాత్రి సందర్భంగా ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి రాష్ట్ర ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు. 'పరమేశ్వరుడిని అత్యంత భక్తి శ్రద్ధలతో పూజించే అతిపెద్ద పండుగ మహాశివరాత్రి. ఈ పరమ పవిత్రమైన రోజున ముక్కంటి కరుణాకటాక్షాలు రాష్ట్ర ప్రజలందరిపై ఉండాలని మనస్ఫూర్తిగా కోరుకుంటూ అందరికీ మహాశివరాత్రి శుభాకాంక్షలు' అని ట్వీటర్‌లో సీఎం జగన్ శుభాకాంక్షలు తెలియజేశారు.

### మార్చి 28, 29 సార్వత్రిక సమ్మెతో..
## మోడీకి బుద్ధి చెప్పాలి
(వివరాలు 3లో..)



## భవిష్యత్ భారతానికి ఉన్నత విలువలతో కూడిన విద్యను అందిద్దాం: వెంకయ్యనాయుడు




గుంటూరు: విద్యతోపాటు ఉన్నత విలువలను ఒంటబట్టించుకున్నప్పుడే విద్యార్థులు వారి జీవితాల్లో విజయాలు సాధింగలరని ఉపరాష్ట్రపతి ఎం వెంకయ్యనాయుడు దిశానిర్దేశం చేశారు. వీటితోపాటు క్రమశిక్షణ, చిత్తశుద్ధి, నైతికత, దేశభక్తి పెంపొందించుకోవడం ద్వారా ఉన్నతస్థానాలకు చేరుకోగలమని ఆయన చెప్పారు. మంగళవారం గుంటూరులోని పాటిబండ్ల సీతారామయ్య ఉన్నత పాఠశాల వజ్రోత్సవ వేడుకలకు ముఖ్యఅతిథిగా హాజరై ప్రసంగించారు. సమాజం, దేశ పురోగతికి విద్యార్థులకు సరైన విద్యనందించడం బలమైన పునాదులు వేస్తుందని వెంకయ్యనాయుడు చెప్పారు. విద్య వ్యక్తిని విజ్ఞానవంతుడిగా చేయడంతోపాటు సమాజం పట్ల బాధ్యత కలిగిన పౌరుడిగా మలుస్తుందని పేర్కొన్నారు. దేశానికి నాయకత్వం వహించే సమాజాన్ని తయారు చేయడమే లక్ష్యంగా, యువతకు జాతీయ భావాలు నూరిపోసి, నైపుణ్యం, లక్ష్యం, చిత్తశుద్ధి ఉన్న దేశభక్తులుగా వారిని తీర్చిదిద్దాల్సిన బాధ్యత ఉపాధ్యాయులు తీసుకోవాలని సూచించారు. స్వచ్ఛభారత్, మొక్కల పెంపకం, ప్లాస్టిక్ వ్యతిరేక కార్యక్రమాలు, పర్యావరణ పరిరక్షణ వంటి వాటి పట్ల జాగృతం చేయాలన్నారు. ప్రపంచంలో ఉన్న అన్ని భాషలు నేర్చుకోండి, కానీ మాతృభాషను మాత్రం మర్చిపోవద్దని సూచించారు. రేపటి ప్రపంచం మీరు ఎవరని ప్రశ్నిస్తే, మీ మాతృభాషే మీకు సమాధానాన్ని చూపుతుందన్నారు. పాటిబండ్ల సీతారామయ్య ఉన్నత పాఠశాల వజ్రోత్సవ వేడుకల్లో పాల్గొనడం ఎంతో ఆనందంగా ఉన్నదన్న (మిగతా 2లో..)

## రైతాంగ సమస్యల పరిష్కారం కోరుతూ జరిగే మహా పాదయాత్రను విజయవంతం చేయాలి



కోరుట్ల, మార్చ్ 01( ప్రజాపాలన ప్రతినిధి): రైతాంగ సమస్యల పరిష్కారం కోరుతూ రైతు ఐక్యవేదిక ఆధ్వర్యంలో మార్చి 3వ తేదీ నుండి ముత్యంపేట నిజాం షుగర్ ఫ్యాక్టరీ నుండి నిజామాబాద్ లోని వ్యవసాయ మార్కెట్ యార్డ్ వరకు జరిగే పాదయాత్రను విజయవంతం చేయాలని జగిత్యాల జిల్లా రైతు ఐక్యవేదిక అధ్యక్షుడు పన్నాల తిరుపతిరెడ్డి , చెరుకు రైతు ఉత్పత్తిదారుల సంఘం అధ్యక్షుడు మామిడి నారాయణరెడ్డిలు విజ్ఞప్తి చేశారు . కోరుట్ల పట్టణంలోని ఏకీన్ పూర్ లో మంగళవారం నాడు రైతులతో పాదయాత్ర సన్నాహక సమావేశం నిర్వహించారు . ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మూసివేసిన ముత్యంపేట నిజాం షుగర్ ఫ్యాక్టరీని వెంటనే తెరిపించాలని , ఆరుగాలం కష్టపడి రైతులు పండించిన పసుపు పంటకు 15 వేల రూపాయల మద్దతు ధరను ప్రకటించి కనీస మద్దతు ధర జాబితా ( ఎం ఎస్ పి ) జాబితాలో చేర్చాలని , ఎర్ర జొన్నలకు క్వింటాలుకు 4500 రూపాయల మద్దతు ధరకు కొనుగోలు చేయాలని , రైతులకు ఏకకాలంలో రుణమాఫీని అమలు చేయాలని డిమాండ్ చేస్తూ మార్చి 3వ తేదీ నుంచి ముత్యంపేట నిజాం షుగర్ ఫ్యాక్టరీ నుండి ప్రారంభించి నిజామాబాద్ జిల్లాకేంద్రంలోని వ్యవసాయ మార్కెట్ యార్డ్ వరకు పాదయాత్రను నిర్వహించనున్నట్లు వారు తెలిపారు . ఈ పాదయాత్ర కార్యక్రమంలో రైతులు పెద్ద ఎత్తున తరలివచ్చి విజయవంతం చేయాలని కోరారు . ఈ కార్యక్రమంలో రైతు ఐక్యవేదిక జిల్లా నాయకులు శేర్ నర్సారెడ్డి , ఏకీన్ పూర్ మాజీ సర్పంచ్ మామిడి మల్లారెడ్డి , రైతు నాయకులు కల్లెం శంకర్ రెడ్డి , జాగిలం భాస్కర్ , మామిడి మల్లేష్ రెడ్డి, బన్న రాజేష్ , మాదరి లక్ష్మణ్ , కందరి శంకర్ రెడ్డి , జాగిలం శంకర్ , తదితరులు పాల్గొన్నారు .

## మార్మోగిన శివ ఆలయాలు...





బీరుపూర్, మార్చి 01 (ప్రజాపాలన ప్రతినిధి): బీరుపూర్ మండల్ శ్రీ లక్ష్మీనరసింహా స్వామి దేవస్థానంలోని శివాలయంలో మరియు తుంగూర్ గుట్ట రాజేశ్వర స్వామి ఆలయాల్లో మహాశివరాత్రి పర్వదినం రోజున ఆలయాలు మార్మోగాయి. భక్తులు కొబ్బరికాయలు పసుపు కుంకుమ పూలు పండ్లుతో ప్రత్యేక పూజలు నిర్వహించి మొక్కులు తీర్చుకున్నారు. ఆలయాల్లో భక్తులకు అన్నదానాలు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ మసర్తి రమేష్ టెంపుల్ చైర్మన్ నెరేళ్ల సుమన్ ముప్పాల రాంచందర్ రావు ఈవో కాంతారెడ్డి సర్పంచులు గర్షకుర్తి శిల్పరమేష్ గుడిసె శ్రీమతిజితేందర్ ఎంపీటీసీ అడెపు మల్లీశ్వరితిరుపతి మ్యాడ మల్లేశం కొల్లూరు ప్రభాకర్ ప్రజాప్రతినిధులు అర్చకులు పెద్ద సంతోషం మధు చిన్న సంతోష్ ప్రత్యేక పూజలు నిర్వహించారు. భక్తులు అధిక సంఖ్యలో తరలివచ్చారు.

## మండలంలో పర్యటించిన టీఆరెఎస్ పార్టీ జిల్లా నాయకులు డా.కోట రాంబాబు



బోనకల్, మార్చి 1 ప్రజాపాలన ప్రతినిధి:బోనకల్ మండలం రావినూతల గ్రామంలో కానిస్టేబుల్ బానోత్ మురళి కుమార్తె అకాల మరణం పొందగా చిన్నారి మృతదేహానికి నివాళులు అర్పించి వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. అనంతరం గోవిందాపురం(ఏ) గ్రామంలో అకాల మరణం పొందిన పోటు కృష్ణారావు మరణానికి చింతిస్తూ వారి పార్థివదేహానికి పూలమాలవేసి నివాళులర్పించి వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. ఈ కార్యక్రమాలలో టీఆరెఎస్ నాయకులు ఉమ్మినేని కృష్ణ, బాగం నాగేశ్వరావు , తోటకూర వెంకటేశ్వర్లు, ఆళ్ళపాడు సర్పంచ్ మర్రి తిరుపతిరావు , గణపవరపు వెంకటేశ్వర్లు , బానోత్ రాములు ,రత్నబాబు, రవీంద్ర తదితరులు పాల్గొన్నారు.

# కమలాపురం అసెంబ్లీ నియోజకవర్గ అధ్యక్షుడిగా కామానూరు ఉదయ్ కుమార్



మార్చి 01 ప్రజాపాలన ప్రతినిధి : పూలే అంబేద్కర్ రాజ్యాధికార సమితి(పార్స్) కడప పార్లమెంట్ పరిధిలోగల కమలాపురం అసెంబ్లీ నియోజకవర్గ అధ్యక్షులుగా కామానూరు ఉదయ్ కుమార్ నియమితులయ్యారు. ఈ మేరకు కడప పార్లమెంట్ అధ్యక్షులు శ్రీ జాకట విజయ్ శేఖర్, కడప పార్లమెంట్ పరిధిలోగల కమలాపురం అసెంబ్లీ నియోజకవర్గం అధ్యక్షులుగా కామానూరు ఉదయ్ కుమార్ ను నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. అధ్యక్షులుగా కామానూరు ఉదయ్ కుమార్, రాష్ట్రంలోని అన్ని పార్లమెంట్, అసెంబ్లీ, జిల్లా, మండలాల్లో నాయకత్వాన్ని తయారు చేయాలని తద్వారా బహుజన రాజ్యాధికార ఆవశ్యకతను గుర్తించే విధంగా కృషి చేయాలని ఉత్తర్వుల్లో పేర్కొన్నారు. ఈ సందర్భంగా కామానూరు ఉదయ్ కుమార్ ను సిడబ్ల్యూసి మెంబర్ మరియు ఆంధ్రప్రదేశ్ పార్స్ ఇంచార్జి గూడూరు సీతామహాలక్ష్మి అభినందనలు తెలియజేశారు. కామానూరు ఉదయ్ కుమార్ నియామకం పట్ల పలువురు బహుజనులు అభినందిస్తూ హర్షం వ్యక్తం చేశారు.

## అత్యంత ఘనంగా శివపార్వతుల కళ్యాణ మహోత్సవం

### ప్రత్యేకపూజలలో పాల్గొన్న ఎమ్మెల్సీ, జెడ్పీటీసీ లు కొన్ని సంవత్సరముల నుండి మహా శక్తి పీఠం కమిటీ ఆధ్వర్యంలో మహాశివరాత్రి ప్రత్యేక పూజలు



చీరాల : మహాశివరాత్రి పర్వదిన సందరరేగా, వేటపాలెం రామన్నపేట పంచాయితీ పార్వతీపురం శ్రీ పంచవటి శివశక్తి మహాపీఠంలో ఎమ్మెల్సీ పోతుల సునీత, వేటపాలెం జడ్పిటిసి బండ్ల తిరుమలా దేవి లు ప్రత్యేక పూజలు చేశారు.కమిటీ గౌరవ సలహాదారులు పింజల వెంకట శివనాగేంద్రం సహకారంతో, కమిటీ ఆధ్వర్యంలో శివపార్వతుల కళ్యాణ మహోత్సవము కార్యక్రమము అత్యంత ఘనంగా సుమారు 200మంది మహిళలు కళ్యాణ మహోత్సవ కార్యక్రమంలో పాల్గొన్నారు. శ్రీ వాసవి మాత మహిళ సేవా సమితి వారు పాల్గొని, ప్రత్యేక పూజలు చేశారు.గత కొన్ని సంవత్సరముల నుండి మహా శక్తి పీఠం కమిటీ ఆధ్వర్యంలో మహాశివరాత్రి పండగ సందరరేగా ప్రత్యేక పూజలు జరుగుతాయి. అదే విధముగా ప్రత్యేక పూజలలో పాల్గొన్న, సుమారు 400 మందిభక్తులకు,అన్నదాన కార్యక్రమం కమిటీ వారి ఆధ్వర్యంలో జరిగింది. కార్యక్రమంలో కమిటీ అధ్యక్షులు పింజల నాగ శివ ప్రసాద్, కార్యదర్శి బండారు హనుమ, కమిటీ సభ్యులు బళ్లా వెంకటరమణ బీరక బుజ్జి, దేవన గంగాధరరావు, గుత్తి సదాశివరావు, పసుమర్తి వెంకట బాల సుబ్రహ్మణ్యం, మరియు అధికసంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.




## వాసవి క్లబ్స్ ఆధ్వర్యంలో చలివేంద్రం ప్రారంభం



మంచిర్యాల బ్యూరో, మార్చి01, ప్రజాపాలన: మంచిర్యాల వాసవి క్లబ్ ఆధ్వర్యంలో మహా శివరాత్రి పర్వదినం పురస్కరించుకొని రానున్న వేసవి సందర్భంగా చలివేంద్రాన్ని ఏర్పాటు చేశారు . మంగళవారం స్థానిక కూరగాయల మార్కెట్ ఏరియా లోమంచిర్యాల వాసవి క్లబ్స్ ఆధ్వర్యంలో మల్యాల అరుణ - శ్రీనివాస్ దంపతుల సహకారంతో చలివేంద్రం ప్రారంభించారు ఈ సందర్భంగా వాసవి క్లబ్ అంతర్జాతీయ ఉపాధ్యక్షులు కటకం హరీష్ మాట్లాడుతూ రానున్న వేసవిని దృష్టిలో పెట్టుకొని వాసవి క్లబ్స్ సంయుక్తంగా పేదల దాహార్తిని తీర్చాలని ఉద్దేశంతో శివరాత్రి సందర్భంగా ఈ చలివేంద్రాన్ని ఏర్పాటు చేసినట్లు తెలిపారు. అనేక రకాల సేవా కార్యక్రమం నిర్వహిస్తున్న వాసవి క్లబ్స్ సంయుక్తంగా ఈ సంవత్సరం వేసవిలో చల్లని మంచి చి నీటిని పేదలకు అందించడానికి మూడు మాసాల పాటు ఈ చలివేంద్రాన్ని దాతల సహకారంతో నిర్వహిస్తున్నట్లు వివరించారు. ఈ కార్యక్రమంలో వాసవి క్లబ్ క్యాబినెట్ కోశాధికారి పుల్లూరి బాల మోహన్, రీజియన్ చైర్మన్ వుత్తూరి రమేష్, జోన్ చైర్మన్ కాచం సతీష్, వాసవి క్లబ్ అధ్యక్షులు కేశెట్టి వంశీకృష్ణ, కార్యదర్శి నలుమాసు ప్రవీణ్, వనితా క్లబ్ అధ్యక్షురాలు గౌరిశెట్టి ధనలక్ష్మీ, కోశాధికారి కటకం సునీత, కపుల్స్ క్లబ్ అధ్యక్షుడు గడ్డం రమేష్ , కోశాధికారి బజ్జూరి శ్రీనివాస్, యూత్ క్లబ్ అధ్యక్షుడు మల్యాల యోగేశ్వర్, కోశాధికారి బోనగిరి సాయి, సభ్యులు పడకండి ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

## రాపల్లి అంగన్వాడీ కేంద్రమునకు కుర్చీలు, చాపలు వితరణ

### సన్ రైజ్ అభ్యుదయ సేవా సమితి సేవలు అభినందనీయం



బోనకల్, మార్చి 01 ప్రజా పాలన ప్రతినిధి:బోనకల్ మండలం రాపల్లి గ్రామ ఎస్. సి కాలనీలో గల అంగన్వాడీ కేంద్రానికి సన్ రైజ్ అభ్యుదయ సేవాసమితి ఆధ్వర్యంలోఏనుగు శివ రాఘవ పుట్టినరోజు సందర్బంగా పిల్లలకు కుర్చీలు, చాపలు ఆఫీస్ టేబుల్ మరియు పెన్సిల్స్ ను అందజేశారు.ఈ కార్యక్రమాన్నీ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు డి. పుల్లయ్య చేతుల మీదుగా పంపిణీ చేయడం జరిగింది.ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ సన్ రైజ్ అభ్యుదయ సేవాసమితి చేస్తున్న సేవలను కొనియాడారు.ఏనుగు శివ రాఘవ పుట్టినరోజు సందర్బంగా అంగన్వాడీ లొ పిల్లలతో కలిసి పుట్టినరోజు వేడుకలను జరుపుకోవడం చాలా ఆనందం గా ఉందని అన్నారు. సొసైటీ అధ్యక్షులు మోదుగు మాలతి మాట్లాడుతూ సమాజంలో ప్రతి ఒక్కరు సేవా దృక్పదాన్ని కలిగి ఉండాలని కోరారు. మానవ విలువలు తరిగిపోతున్న రోజుల్లో ప్రతి వ్యక్తి సామజిక విలువలు తెలుసుకొని ఒకరికొకరు సహాయసహకారాలు అందించు కోవాలని కోరారు.ఆ లక్ష్యం తోనే ఈ సొసైటీ పని చేస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమం లో బీజేపీ జిల్లా కార్యవర్గ సభ్యులు ఏనుగు సుమన్ బాబు, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు డి. పుల్లయ్య, విశ్రాంత ఉపాధ్యాయులు పి. వి. అప్పారావు,సొసైటీ అధ్యక్షులు మోదుగు మాలతి, సహాయ కార్యదర్శి ఎస్ కె. సుభాని, సొసైటీ వ్యవస్థాపకులు యం. పి. దాస్, అంగన్వాడీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## రష్యా దాడిలో భారతీయ విద్యార్థి మృతి..

(మొదటి పేజీ తరువాయి)

మంత్రివర్గ సభ్యులు నవీన్ కుటుంబంతో టచ్‌లోనే ఉన్నారు. రష్యా, ఉక్రెయిన్ రాయబారులతో విదేశాంగ శాఖ కార్యదర్శి మాట్లాడుతున్నారు. భారతీయులందర్నీ సురక్షితంగా తరలించాలని డిమాండ్ చేస్తున్నారు. అలాగే ఈ రెండు దేశాల్లోని రాయబారులు కూడా ఇదే పనిలో నిమగ్నమయ్యారు' అంటూ విదేశాంగ శాఖ అధికార ప్రతినిధి అరిందమ్ బాగ్చి ట్వీట్ చేశారు.

## వైభవంగా మహా శివరాత్రి వేడుకలు

(మొదటి పేజీ తరువాయి)

భక్తులు తరలివచ్చి స్వామివారిని దర్శించుకున్నారు. పుణ్యస్నానాలు ఆచరించి మొక్కులు తీర్చుకున్నారు. ఆలయానికి వచ్చే భక్తుల సౌకర్యార్థం జిల్లా యంత్రాంగం అన్ని ఏర్పాట్లు చేసింది. శ్రీ త్రికోటేశ్వర స్వామి ఆలయంలో ప్రత్యేక క్యూ లైన్లు ఏర్పాటు చేశారు. త్రికోటేశ్వర స్వామికి పూజలు నిర్వహించిన అనంతరం శివకల్యాణం నిర్వహిస్తారు. శ్రీ త్రికోటేశ్వర స్వామివారికి దేవాదాయ శాఖ మంత్రి వెల్లంపల్లి శ్రీనివాసరావు, నరసరావుపేట ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి పట్టువస్త్రాలు సమర్పించారు.

## మోడీ ఆవేదన

(మొదటి పేజీ తరువాయి)

కూడా ప్రధాని మాట్లాడారు. ఈ సందర్భంగా సియుకాతో పలు అంశాలపై ప్రధాని వివరించారు. కాగా.. రష్యా, ఉక్రెయిన్ మధ్య ఫిబ్రవరి 24 నుంచి యుద్ధం ప్రారంభమైన విషయం తెలిసిందే. రష్యా.. ఉక్రెయిన్‌పై భీకర దాడులకు దిగింది. అనంతరం రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్ ఉక్రెయిన్ పాలనను స్వాధీనం చేసుకోవాలని సైన్యానికి ఆదేశించారు. ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలెన్స్కీ కూడా ఎదురు దాడులు చేయాలని సైన్యానికి ఆదేశాలు జారీ చేశారు. దీంతో ఈ ప్రాంతం మొత్తం బాంబుల దాడులతో దద్దరిల్లుతోంది. ఇదిలాఉంటే.. ఉక్రెయిన్‌పై రష్యా దాడులపై.. పాశ్చాత్య దేశాలు ఆగ్రహం వ్యక్తంచేశారు. ఇప్పటికే.. అమెరికా, బ్రిటన్ సహా.. పలు దేశాలు రష్యాపై ఆంక్షలను కఠినతరం చేశాయి.

## భవిష్యత్ భారతానికి ఉన్నత విలువలతో కూడిన విద్యను అందిద్దాం: వెంకయ్యనాయుడు

(మొదటి పేజీ తరువాయి)

ఉపరాష్ట్రపతి.. 'మానవ సేవే మాధవ సేవ' అని త్రికరణ శుద్ధిగా నమ్మి, జీవితమంతా ప్రజాసేవకే అంకితం చేసిన మహోన్నత దేశభక్తుడిగా పాటిబండ్ల జీవితం గురించి విద్యార్థులకు తెలియజెప్పారు. ఆయన జీవితాన్ని యువతరం స్ఫూర్తిగా తీసుకోవాలని సూచించారు. కార్యక్రమానికి ముందు పాఠశాల ఆవరణలో స్మృతి చిహ్నాన్ని ఆవిష్కరించిన ఉపరాష్ట్రపతి, మొక్కను నాటి నీరు పోశారు. ఈ కార్యక్రమంలో పార్లమెంట్ మాజీ సభ్యుడు యలమంచిలి శివాజీ, నాబార్డ్ చైర్మన్ చింతల గోవిందరాజులు, పాటిబండ్ల సీతారామయ్య ఉన్నత పాఠశాల అధ్యక్షుడు గంటా సుబ్బారావు, కార్యదర్శి పాటిబండ్ల విష్ణువర్ధన్ తదితరులు పాల్గొన్నారు.

## వాసవీ క్లబ్స్ క్షీరపురి వారి ఆధ్వర్యంలో మహాన్యాస పూర్వక రుద్రాభిషేకం



చీరాల : మహాశివరాత్రి పర్వదిన సందరరేగా, వాసవీ క్లబ్స్ క్షీరపురి వారి ఆధ్వర్యంలో, చీరాల నల్ల గాంధీ బొమ్మ వద్ద వేంచేసియున్న వాసవీ కన్యకా పరమేశ్వరి అమ్మవారి దేవస్థానంలోని, నగరేశ్వర స్వామి వారికి మహాన్యాస పూర్వక రుద్రాభిషేకం, బిల్వార్చన, అమ్మవారికి కుంకుమ పూజ నిర్వహించారు.ఈ కార్యక్రమంలో వాసవి క్లబ్ క్షీరపురి వ్యవస్థాపక అధ్యక్షులు తమ్మన పవన్‌కుమార్, జిల్లా కె.సి.జి.ఎఫ్. ఇంచార్జ్ కొండేటి రఘు, ఆర్ సి అడ్మిన్ అచ్యుత శ్రీనివాసరావు, రీజియన్ చైర్ పర్సన్ శ్రీరామ్ నాగేశ్వర కృషకాంత్, జోన్ చైర్ పర్సన్ కాజా శివ ప్రసాద్ ప్రెసిడెంట్ కొత్త మోహన్, గుగ్గిలం వెంకట సుబ్బారావు, మువ్వల శ్రీరామచంద్రరావు, బూర్ల సాయి, సెక్రటరీ రంగా హను మంతరావు, క్లబ్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## గోవాడ తిరునాళ్లకు పొన్నూరు డిపో నుండి ప్రత్యేక బస్సులు



పొన్నూరు మార్చ్01( ప్రజా పాలన ప్రతినిధి) :మహాశివరాత్రి సందర్భంగా గోవాడ తిరునాళ్లకు పొన్నూరు డిపో నుండి ప్రత్యేక బస్సులు నడుపుతున్నట్లు డిపో మేనేజర్ ఫణి చక్ర తేజ తెలిపారు. తిరునాళ్ల రద్దీని తగ్గించేందుకు ప్రయాణికుల సౌకర్యార్థం తెల్లవారుజామున 6 గంటల వరకు బస్సు సర్వీసులు కలవు అని ఆమె పేర్కొన్నారు. ప్రయాణికులు ఆటోలు ఇతర వాహనాలపై వెళ్లి ప్రమాదాల బారిన పడకుండా ఆర్టీసీ సర్వీసును వినియోగించుకోవాలని కోరారు.

# మార్చి 28, 29 సార్వత్రిక సమ్మెతో మోడీకి బుద్ధి చెప్పాలి

## ఏఐటీయూసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జి.ఓబులేసు పిలుపు




రాజమండ్రి : ప్రజాపాలన ప్రతినిధి: నరేంద్ర వెూడీ అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రభుత్వరంగ సంస్థలను అమ్మడం ప్రారంభం అయిందని దీంతో లక్షలాది మంది కార్మికులు రోడ్డున పడుతున్నారని దీనికి నిరసనగా ఈ నెల 28, 29 తేదీల్లో జరపతలపెట్టిన సార్వత్రిక సమ్మె ద్వారా మోడీకి కు తగిన బుద్ధి చెప్పాలని ఏఐటీయూసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జి. ఓబులేసు పిలుపునిచ్చారు. నేడు రాజమండ్రి సిపిఐ కార్యాలయంలో ఏ ఐ టి యు సి విస్తృతస్థాయి సమావేశం ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షులు కే సత్తిబాబు అధ్యక్షతన జరిగింది ముందుగా ఓబులేసు మాట్లాడుతూ పోరాడి సాధించుకున్న కార్మిక సంక్షేమ చట్టాలను కేంద్ర ప్రభుత్వం రద్దు చేసి వాటి స్థానంలో కార్మికులకు నష్టదాయకంగా లేబర్ కోడ్ అమలు చేయడం దారుణమన్నారు విశాఖ స్టీల్ ప్లాంట్ తో సహా దేశంలోని అన్ని ప్రభుత్వ రంగ పరిశ్రమలు ,బ్యాంకులు ,జీవిత బీమా ,రైల్వేలు ,ఎయిర్ ఇండియా లాంటి ప్రజా ఉపయోగ సంస్థలను ప్రైవేటీకరించడం కార్పొరేట్ సంస్థలకు అప్పచెప్పడం ఈ దేశ ప్రజలను నట్టేట ముంచటం అన్నారు .సిపిఐ జిల్లా కార్యదర్శి ,ఏ ఐ టి యు సి జిల్లా ఉపాధ్యక్షులు తాటిపాక మధు మాట్లాడుతూ రాజమండ్రి పేపర్ మిల్ మరియు కడియం కోస్టల్ పేపర్ మిల్ యాజమాన్యాలు కార్మికులకు అగ్రిమెంట్ చేయకుండా వారి వేతనాలు పెంచకుండా వారి జీవితాలతో ఆట ఆడుతున్నారు అని ఆయన అన్నారు కనీసం కడియం పేపర్ మిల్ ఎన్నికలు జరపాలని డిమాండ్ చేశారు ప్రతి కార్మికుడికి 26000 కనీస వేతనం ఇవ్వాలని ఆయన కోరారు.ఏఐటీయూసీ రాష్ట్ర కార్యదర్శి, ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి బీ.వీ. కొండలరావు, తోకల ప్రసాద్ మాట్లాడుతూ ఉద్యోగులు పాత పెన్షన్ విధానాన్ని కోరుతూ ఆందోళన చేస్తున్నప్పటికీ రాష్ట్ర ప్రభుత్వం పట్టించుకోవడం లేదని ఆయన అన్నారు.ఇంకా ఈసమావేశంలో ఏ ఐ టి యు సి నగర అధ్యక్షులు కే. రామకృష్ణ ప్రధాన కార్యదర్శి కిర్ల కృష్ణ, కార్మిక నాయకులు రాజబాబు, వెంకటేశ్వరరావు, లక్ష్మీపతి, జి. వెంకట్ రావు తదితరులు ప్రసంగించారు.

# భక్తులతో పోటెత్తిన శైవక్షేత్రాలు

### ఆలయాల్లో మార్మోగిన శివనామ స్మరణ.. ఘనంగా శివరాత్రి వేడుకలు..



కొత్తపేట (ప్రజాపాలన ప్రతినిధి): మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకుని మంగళవారం మండలంలోగల శైవక్షేత్రాలు ఎక్కడ చూసినా శివనామస్మరణతో మార్మోగాయి. ప్రసిద్ధిగాంచిన స్వయంభూ క్షేత్రమైన తూర్పుగోదావరి జిల్లా కొత్తపేట నియోజక వర్గం మండల పరిధిలో పలివెల శ్రీ ఉమాకొప్పేశ్వరస్వామి దేవాలయం నందు తెల్లవారుజామునుండే విశేష సంఖ్యలో భక్తులు ఆలయానికి తరలి వచ్చి ప్రత్యేక పూజలు అభిషేకాలు నిర్వహించారు.వేలాది సంఖ్యలో భక్తులు తరలిరావడంతో దేవస్థానం వారు ఏర్పాటు చేసిన ప్రత్యేక క్యూలైన్లు ద్వారా స్వామి వారిని దర్శించుకున్నారు. ఆలయ ఉత్సవ కమిటీ చైర్మన్ తులా సూర్యనారాయణ , కమిటీ సభ్యులు మరియు ఈఓ పి.వి.వి.ఎస్ కామేశ్వరరావు ఆధ్వర్యంలో భక్తులకు ఏవిధమైన అసౌకర్యాలు కలగకుండా ఏర్పాట్లు చేశారు.ఎస్.ఐ వి.మణికుమార్ పర్యవేక్షణలో పోలీస్ బందోబస్తు నిర్వహించారు.

## ఘనంగా శివరాత్రి వేడుకలు

### శివనామస్మరణతో మారుమోగిన ఆలయాలు



రావులపాలెం: ప్రజాపాలన ప్రతినిధి:మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకుని మండలం పరిధిలోని శివరాత్రి వేడుకలు ఘనంగా జరిగాయి ఆయా గ్రామాల్లో కొలువైన శైవక్షేత్రాల్లో భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఎక్కడ చూసినా శివనామస్మరణతో ఆలయాలు మారుమోగాయి మండలంలోని ఈతకోట గ్రామంలో ఉన్న ఉమా రామలింగేశ్వరస్వామి వారి ఆలయంలో అర్చకులు శివకోటి దుర్గాచంద్రశేఖర్ ఆధ్వర్యంలో స్వామివారికి తెల్లవారు జాము నుండే అభిషేకాలు నిర్వహించారు వేణుగోపాలస్వామివారి ఆలయంలో అర్చకులు ఖండవిల్లి శ్రీనివాసాచర్యులు ఆధ్వర్యంలో పూజలు నిర్వహించారు అనేక మంది మహిళలు ఉప వాసాలతో స్వామివారికి ప్రత్యేక పూజలు అభిషేకాలు నిర్వహించారు.భక్తులు క్యూలైన్ పాటించి అధిక సంఖ్యలో భక్తులు స్వామి వార్లను దర్శించుకున్నారు.

## ఓంకారనాధంతో మారుమోగిన “మహాకాళేశ్వరాలయం“



రాజమహేంద్రవరం: ప్రజా పాలన ప్రతినిధి: గోదావరి తీరాన ఉన్న రోటరీ క్లబ్ ఆఫ్ రాజమండ్రి వారి అధ్యక్షులు పట్టపగలు వెంకట్రావు సారథ్యంలో నిర్మించిన “మహాకాళేశ్వరాలయం” మరో ఉజ్జయిని “మహాశివరాత్రి” పర్వదినాన్ని పురస్కరించుకొని భక్తుల సందర్శనం కోసం ఆహ్లాదంగా తీర్చిదిద్దడం జరిగింది. భక్త పారవశ్యంతో భక్తుల తాకిడి కి ఆలయం మొత్తం నిండి రోడ్డుకు ఇరువైపులా వందల కొలది భక్తులు స్వామివారి దర్శనం కోసం వేంచేసి ఉన్నారు. మధ్యాహ్నం వరకు కూడా భక్తుల తాకిడి కి సుమారు మూడు లక్షల మంది సందర్శించి ఉంటారు అని నిర్వాహకులు తెలియజేశారు. ఈ ఆలయం యొక్క ప్రత్యేకత ఏమిటంటే భక్తులు స్వయంగా వచ్చి అభిషేకం నిర్వహించుకోవచ్చని నిర్మాణ నిర్వాహకులు డాక్టర్ పట్టపగలు వెంకట్రావు తెలియజేశారు. ఈ సందర్భంగా రాజమహేంద్రవరం నగరము ఇరు ప్రాంతాల నుంచి భక్తులు వేల కొలది గా తరలి వచ్చి విశేష పూజలను నిర్వహించి, అక్కడ జరిగేటటువంటి అభిషేకాలను తిలకించడం జరిగింది. ఆలయంలో చుట్టూ ఉన్న ప్రాకార మండపంలో ఉన్నటువంటి 64 ఉపాలయాలు భక్తులను ఎంతగానో మంత్రముగ్ధులను చేసింది, అదేవిధంగా ఆలయ ప్రాంగణంలో నిర్మించిన కంచు గంటల శబ్దాలతో ఓంకార ధ్వని ఇరుప్రక్కల ప్రతి ధ్వనించింది .ఇంతటి ప్రాముఖ్యత సంతరించుకున్న ఆలయాన్నిసందర్శించడం కోసం భక్తులు సుదూర ప్రాంతాల నుంచి కూడా తరలి రావడం విశేషం ఈ కార్యక్రమంలో లో నిర్మాణ నిర్వాహకులు పట్టపగలు వెంకట్రావు మరియు కమిటీ సభ్యులు ఆలయ వేద పండితులు పాల్గొని భక్తులకు ఆశీర్వచనాలను తీర్థ ప్రసాదాలను అందించడం జరిగింది. భక్తులందరూ కనులవిందుగా స్వామివారిని దర్శించుకొని ఆనందంతో తన్మయత్వం చెందారు.

## స్నేహ ఫ్రెండ్స్ సర్కిల్ ఆధ్వర్యంలో మహా శివరాత్రి అన్నదాన ప్రసాదం వితరణ




రాజమహేంద్రవరం :ప్రజాపాలన ప్రతినిధి: స్థానిక కంబాల చెరువు ప్రధాన కూడలి వద్ద స్నేహ ఫ్రెండ్స్ సర్కిల్ ఆధ్వర్యంలో మహా శివరాత్రి అన్నదాన ప్రసాదం వితరణ చేయడం జరిగింది. ఈ సందర్భంగా కమిటీ సభ్యులు మాట్లాడుతూ ఈ సంవత్సరం మహా శివ రాత్రి పండుగ పర్వ దినాన్ని పురస్కరించుకుని 2000 మంది కి అన్న ప్రసాదాన్ని అందించాము,అలాగే రాబోయే సంవత్సరం మరింత ఘనంగా నిర్విస్తాము అని ఈ కోవిడ్ మహమ్మారి నుండి ప్రజలు అందరూ ఆయురారోగ్యాలతో ఉండాలని ఆ శివుని ప్రార్థించుకుంటూ ,మాకు సహకరించిన ప్రతి ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మహిళలు, యువత,ప్రజలు పాల్గొన్నారు.

## మహా శివరాత్రి సందర్భంగా పలు ఆలయాల్లో ముఖ్య అతిథిగా రుడా చైర్పర్సన్ మేడపాటి షర్మిళ రెడ్డి



రాజమండ్రి (సిటీ)ప్రజా పాలన ప్రతినిధి:రాజమండ్రి నగరంలో పలు ప్రాంతాల్లో మహాశివరాత్రి సందర్భంగా రాజమండ్రిలో వివిధ ఆలయ కమిటీ నిర్వహిస్తున్న ప్రత్యేక పూజా కార్యక్రమాల్లో ముఖ్య అధితిగా రుడా చైర్పర్సన్ మేడపాటి షర్మిళ రెడ్డి పాల్గొని ఆ మహా శక్తి అయిన శివుని అస్సిసులు అందుకుని ఆలయాల్లో కమిటీ వారి నిర్వహణ లో వేలాది సంఖ్యలో పాల్గొన్న భక్తులకు అన్న సంతర్పణ ఆమె చేతుల మీదుగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఈ శివ రాత్రి పర్వ దినాన్ని భక్తులు మరింతగా భక్తి శ్రద్ధలతో పుణ్య స్నానాలు అచరించడం, లక్షలాది ప్రజలు ఘనంగా నిర్వహించు కోవడం,చాలా మంది ప్రజలు మతాలకు అతీతంగా భక్తులకు సేవలు అందించడం ,భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు లేకుండా అధికారులు పూర్తి ఏర్పాట్లు చేయడం ,పలు జాగ్రతలు పాటిస్తున్నారు,అందరికి శివ రాత్రి శుభాకాంక్షలు తెలిపారు.

## ఆదిత్య విద్యా సంస్థల విద్యార్థినులు శాంతి ర్యాలీ లో ఎంపీ మార్గాని భరత్, రూరల్ కోఆర్డినేటర్ చందన్ నాగేశ్వర్



రాజమహేంద్రవరం: ప్రజా పాలన ప్రతినిధి:ప్రపంచం లో నేడు ఒక యుద్ధ వాతావరణం నెలకొని ఉందని, ఈ తరుణం లో ప్రపంచ దేశాలు ఒకే తాటి మీదకు వచ్చి శాంతియుతముగా చర్చలతో మరల సాదారణ పరిస్థితులు నెలకొనేలా చూడాలని రాజమండ్రి పార్లమెంట్ సభ్యులు, వైస్సార్సీపీ పార్లమెంటరీ చీఫ్ విప్ శ్రీ మార్గాని భరత్ తెలిపారు. రాజమండ్రి ఆదిత్య విద్యాసంస్థలు ఆధ్వర్యంలో సుమారు 800 మంది విద్యార్థినులతో నిర్వహించిన శాంతి ర్యాలీ లో ముఖ్యఅతిథిగా పాల్గొని జండా ఊపి ర్యాలీ ని ప్రారంభించారు.యువత తలుచుకుంటే ఏమైనా చేయగలరని శాంతి కోసం వీరు చేస్తున్న ప్రయత్నం కొనియాడాలని ఎంపీ భరత్ అన్నారు.మార్చి 14 నుండి ప్రారంభం అయ్యే పార్లమెంట్ సమావేశాలలో వైస్సార్సీపీ అధిష్టానం సూచనలతో దీని పైన మాట్లాడతాను అని, దేశ శాంతి భద్రతలపైన ప్రధానమంత్రి శ్రీ నరేంద్రమోడీ ప్రభుత్వం తమ ప్రయత్నాలు చేస్తున్నదని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఆదిత్య విద్యాసంస్థల డైరెక్టర్ డాక్టర్ సుగుణ రెడ్డి, రాజమండ్రి ఆదిత్య డైరెక్టర్ గంగిరెడ్డి, ప్రిన్సిపాల్, ఎన్. ఎస్.ఎస్. కోఆర్డినేటర్ నాగేశ్వరరావు, రూరల్ కోఆర్డినేటర్ చందన నాగేశ్వర్, హితకారిణి ట్రస్ట్ చైర్మన్ ముని కుమారి, రాష్ట్ర కార్యదర్శి గుర్రం గౌతమ్, రూరల్ మాజీ ఎంపీపీ రేలంగి సత్యనారాయణ, మరియు తదితరులు పాల్గొన్నారు.

## అంబటి ఆధ్వర్యంలో ఘనంగా నిమ్మకాయ జన్మదిన వేడుకలు




సత్తెనపల్లి, ప్రజా పాలన: బడుగు వర్గాల బాంధవుడు, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర కార్యదర్శి నిమ్మకాయల రాజనారాయణ జన్మదినోత్సవ వేడుకలు పార్టీ నియోజకవర్గ కార్యాలయంలో శాసనసభ్యులు అంబటి రాంబాబు ఆధ్వర్యంలో మంగళవారం ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా అభిమానులు ఏర్పాటు చేసిన కేక్ ను అంబటి కట్ చేయించి నిమ్మకాయలకు తినిపించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా అంబటి మాట్లాడుతూ నారాయణ నాకెంతో ఆప్తుడని, నియోజకవర్గం పై అవగాహన ఉన్న వ్యక్తి అన్నారు. భవిష్యత్తులో మరింత ఉన్నత స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు. శాలువాతో సత్కరించి అభినందనలు తెలియజేశారు. పరివర్తన, మొల్లమాంబ ఆశ్రమాల్లో వృద్ధులకు, చిన్నారులకు అన్నదానం చేశారు పండ్లు, బ్రెడ్డు అందించారు. ఈ కార్యక్రమంలో ఏ ఎం సి చైర్మన్ రాయపాటి పురుషోత్తమరావు, జిల్లా రైతు సలహా మండలి సభ్యులు కళ్ళం విజయభాస్కర్ రెడ్డి, మున్సిపల్ వైస్ చైర్మన్ షేక్ నాగూర్ మీరాన్, మర్రి సుబ్బారెడ్డి, కౌన్సిలర్లు అచ్యుత శివప్రసాద్ ,పార్టీ వివిధ విభాగాల నాయకులు, కౌన్సిలర్లు, ప్రజాప్రతినిధులు కార్యకర్తలు ఉన్నారు.

## మహాశివరాత్రి లో తప్పిపోయిన చిన్నారిని తల్లిదండ్రులకు అప్పగించిన పోలీసులు



కృష్ణాజిల్లా : అవనిగడ్డ నియోజకవర్గం పరిధిలోని మోపిదేవి మండలం పెదకళ్ళేపల్లిలో జరుగుతున్న మహాశివరాత్రి లో ఓ చిన్నారి తప్పి పోగా తల్లిదండ్రులు పోలీసులకు సమాచారం అందించారు సమాచారం అందుకున్న అవనిగడ్డ డి.ఎస్.పి మహబూబ్ బాషా పోలీసులను అప్రమత్తం చేశారు కృష్ణా నది ఒడ్డున స్నానాలు చేసే ప్రాంతంలో శ్రీ దుర్గా నాగేశ్వరస్వామి దేవాలయ పరిసర ప్రాంతాలలో పోలీసులు వెతుకులాడే ఆ చిన్నారిని గుర్తించారు చిన్నారిని అతి కొద్ది క్షణాల్లోనే తల్లిదండ్రులకు అప్పగించారు చిన్నారి బాలిక మల్లవోలు గ్రామానికి చెందిన వారు గా తెలిసింది


PAY BACK TO SOCIETY
SNEHA CLUB

# స్నేహ మ్యూచువల్లీ ఎయిడెడ్ కో-ఆపరేటివ్ సొసైటి లిమిటెడ్

SNEHA MACS

గత 20 సం॥లు గా సమాజ మార్పుకోసం కంపెనీకి వచ్చే లాభాలను పేదప్రజల కనీస అవసరాల కోసం ఖర్చు చేస్తూ సోషల్ ఇంజనీరింగ్ చేస్తున్నాం.

SCHEDULE OF INTEREST RATES ON FIXED & R.D. ACCOUNTS

| Term | General | Senior Citizens |
|---|---|---|
| 180 Days - 1 Year | 7% | 7.5% |
| 1 Year - 2 Years | 8% | 8.5% |
| 2 Years - 3 Years | 9% | 9.5% |
| 3 Years - 5 Years | 10% | 10.5% |
| Above 5 Years | 11% | 11.5% |
| Savings Bank A/c | 5% | 5% |
| Recurring Deposit | 6% | 6.5% |

J.B. RAJU, IIS, vrs
Ambassador
Dr. B.M. Vinod Kumar IFS Retd
Nerella Koteswara Rao DGM vrs BSNL
Dr. Guduri Seethamaha Lakshmi
M. Padma Sarma D.E. vrs BSNL
G. Kenny Bob

Dr. N. Venkateswarlu
Principal Retd, Govt. Dental College
P.M. Raju. Chief Engineer, Retd
A. Punna Rao
Chief Manager, Retd, Canara Bank
Arepally Rajendar DGM vrs, NTPC
S. Rama Krishna

Chairman : Dr. K. Siva Bhagya Rao, IRS vrs

CONTACT :
Hyderabad 76600 27682, 7842106355
Visakhapatnam 0891-2791205, 9246663046, 7660027696, 7660027664
Vijayawada 76600 27670, 900062111
Tirupathi 94400 77239
Bapatla 94403 20562
Ponnur 99089 91763
Cherukupalli 79958 56068
Karlapalem 76600 27676

H.No. 6-29/3/12, 3rd Floor, Daulat Plaza, Lakdikapul, Hyderabad - 500 004
E-mail : snehamacsltd@gmail.com


ప్రజాపాలన
సంపాదకీయం
బుధవారం 02, మార్చి 2022

## కార్మిక వలసలు ఉభయతారకం

పంజాబ్ ముఖ్యమంత్రి చరణ్‌జిత్ సింగ్ చన్ని తన తప్పును సరిదిద్దుకున్నారు. బిహారీ వలస కార్మికుల గురించి ఆయన చేసిన అవహేళనాత్మక వ్యాఖ్యలను పంజాబ్ ప్రజలు తీవ్రంగా వ్యతిరేకించారు. దీంతో చన్ని తన వ్యాఖ్యలను ఉపసంహరించుకున్నారు. అమెరికా ప్రభుత్వం హెచ్ 1 బి వీసాల సంఖ్యను తగ్గించేందుకు సంకల్పించినప్పుడు కూడా ఇలాగే జరిగింది. అమెరికన్ల ఒత్తిడి మూలంగా వాషింగ్టన్ పాలకులు ఆ సంకల్పాన్ని విరమించుకున్నారు. బాగా అభివృద్ధి చెందిన దేశాలన్నీ నిపుణ వలస కార్మికులకు సాదర స్వాగతం పలుకుతున్నాయి.నైపుణ్యం లేని కార్మికుల వలసలు కూడా ఆతిథేయి ఆర్థిక వ్యవస్థకు గణనీయమైన మేలు చేస్తాయి. అభివృద్ధి చెందిన దేశాలకు ప్రత్యేక నైపుణ్యాలు లేని కార్మికుల వలసల వల్ల ఆ సంపన్న దేశాల ప్రజలు అధునాతన నైపుణ్యాలు అవసరమైన కార్యకలాపాలలో నిమగ్నం కాగలుగుతున్నారు. ఉదాహరణకు బిహార్ నుంచి పంజాబ్‌కు వలస వచ్చిన అనిపుణ కార్మికులు ట్రాక్టర్ డ్రైవర్లుగా, పంటకోత, నూర్పిడి, ఇతర కాయకష్టం పనులు చేస్తున్నారు. దీనివల్ల నవీన నైపుణ్యాలు గల పంజాబ్ రైతులు మార్కెట్లో ఆయా పంటల ధరలు మొదలైన అంశాలపై తమ దృష్టిని కేంద్రీకరించగలుగుతున్నారు. నవీన వ్యవసాయ నైపుణ్యాలు అంతగా లేని కార్మికుల వలసల వల్ల పంజాబ్ రైతులు మరో ప్రయోజనం పొందుతున్నారు. మరింత భూ విస్తీర్ణంలో విస్తృతంగా వివిధ పంటలు సాగు చేయగలుగుతున్నారు. సాగుభూమి విస్తీర్ణం పెరగడంతో దిగుబడులూ పెరిగి రైతులు లబ్ధి పొందుతున్నారు. వలసవచ్చిన శ్రామికులు, రైతుల కంటే ఎక్కువగా పొలాలు దున్నడం, నాట్లు వేయడం, కోతలు, నూర్పిడి పనులు చేయగలుగుతారు. మరో ప్రయోజనమేమిటంటే ఆతిథేయి రాష్ట్రంలో వ్యవసాయ కూలీ రేట్లు తగ్గిపోతాయి. కార్మిక వలసలు వారిని సరఫరా చేసే రాష్ట్రం లేదా దేశానికి కూడా పలు ప్రయోజనాలను సమకూర్చుతాయి. నిరుద్యోగం తగ్గిపోతుంది. బిహార్‌లో నేడు వ్యవసాయ కార్మికుని దినసరి వేతనం రూ. 400గా ఉంది. రాష్ట్రానికి చెందిన వ్యవసాయకూలీలు అత్యధిక సంఖ్యలో పంజాబ్ మొదలైన రాష్ట్రాలకు వలస వెళ్ళడం వల్ల కార్మికుల లభ్యత తగ్గిపోయింది. తత్ఫలితంగా బిహార్‌లో ఉన్నవారికి కూలీ రేట్లు పెరిగాయి. మరి కార్మికులు వలసపోకపోతే వారు పెద్ద సంఖ్యలో రాష్ట్రంలోనే అందుబాటులో ఉండగలుగుతారు. అప్పుడు వారి కూలీరేట్లు అనివార్యంగా రూ.400 నుంచి రూ.300కి తగ్గిపోతాయి.

వలస కార్మికులు స్వదేశం లేదా స్వరాష్ట్రంలోని తమ కుటుంబ సభ్యులను ఆదుకోవడానికి పెద్ద మొత్తాల్లో లేదా ఎంతో కొంత డబ్బును పంపడం పరిపాటి. ఉదాహరణకు కేరళ ఆర్థిక వ్యవస్థ చాలవరకు ఇలాగే గల్ఫ్ దేశాలకు వలస వెళ్లిన కార్మికుల నుంచి అందుతున్న డబ్బుపైన ఆధారపడి ఉంది. కార్మికుల వలసలు ఆతిథేయి రాష్ట్రం/ దేశానికే కాకుండా వారిని సరఫరా చేస్తున్న రాష్ట్రాలు, దేశాలకు కూడా ఇతోధిక లబ్ధిని సమకూరుస్తున్నాయి. ఈ కారణం వల్లే చన్ని తన వ్యాఖ్యలను ఉపసంహరించుకోవడం అనివార్యమయింది. మహారాష్ట్ర ప్రజలు మహారాష్ట్ర నవ నిర్మాణ్ సమితి నాయకుడు రాజ్ థాకరేను ఆదరించకపోవడానికి కూడా వలస వచ్చిన వారి పట్ల ఆయన వ్యతిరేకతే కారణమని స్పష్టంగా చెప్పక తప్పదు.వలస కార్మికులతో ఆతిథేయి దేశ ప్రాథమిక సదుపాయాలపై అనివార్యంగా అదనపు భారం పడుతుంది. దీనివల్ల ఆతిథేయి రాష్ట్రాల ప్రభుత్వాలపై ఆర్థిక భారం పెరుగుతుంది. అయితే ఆయా సదుపాయాల మెరుగుదల, అభివృద్ధికి అయ్యే వ్యయం, వలస కార్మికుల వల్ల సమకూరుతున్న లబ్ధితో పోల్చినప్పుడు చాలా తక్కువేనని చెప్పవచ్చు. పంజాబ్ ఆర్థిక వ్యవస్థే ఇందుకొక నిదర్శనం. ఒక వైపరీత్యం ఏమిటంటే ఇతోధిక లబ్ధి సమకూరుస్తున్నప్పటికీ స్వల్పకాలిక రాజకీయ ప్రయోజనాల కోసం వలస కార్మికుల పట్ల వ్యతిరేకతను రెచ్చగొట్టడం జరుగుతోంది. భావోద్వేగాలను రెచ్చగొట్టడం ద్వారా రాజకీయవేత్తలు స్వార్థ ప్రయోజనాలు సాధించుకోవడానికి ప్రయత్నించవచ్చుగానీ అది ఆతిథేయి రాష్ట్రాల ప్రజల శ్రేయస్సుకు ఎంతమాత్రం దోహదం చేయదు.సాధారణ కార్మికుల విషయం అటుంచి విద్యాధికుల వలసలు తీవ్ర ప్రతికూల ప్రభావాన్ని చూపుతున్నాయి. బిహార్‌కు చెందిన అనేక మంది ఐఏఎస్ అధికారులు ఢిల్లీలో గృహాలు నిర్మించుకుని, శాశ్వతంగా ఢిల్లీలో స్థిరపడుతున్నారు. దీనివల్ల వారి సేవలు స్వరాష్ట్రానికి కొరవడుతున్నాయి. బిహార్ అభివృద్ధికి నష్టం జరుగుతోంది. అదే విధంగా ఇంజనీరింగ్ పట్టభద్రులు మన దేశం నుంచి అమెరికాకు వలసపోవడం పరిపాటిగా ఉంది. ఈ వలసల వల్ల మనం అనేక విధాలుగా చాలా నష్టపోతున్నాం. మరి ఈ మేధో వలసలను అరికట్టడం ఎలా? కార్మికులను సరఫరా చేసే రాష్ట్రాలలో పాలనా పరిస్థితులు సక్రమంగా లేకపోవడం వల్లే ఈ వలసలు అనివార్యమవుతున్నాయి.బిహార్‌కు చెందిన ఒక వ్యాపారి సూరత్‌కు వలసపోయి అక్కడ ఒక జౌళి ఫ్యాక్టరీని నెలకొల్పుతాడు. కార్మికులు కూడా బిహార్ నుంచి సూరత్‌కు వలసపోయి ఆ వ్యాపారి ఏర్పాటు చేసిన ఫ్యాక్టరీలో పని చేస్తుంటారు. అలా ఫ్యాక్టరీ యజమాని, కార్మికులు ఇరువురూ బిహార్‌కు చెందినవారు. మరి ఇదే కృషిని వారు బిహర్‌లో ఎందుకు చేయలేకపోయారు? సూరత్‌కు ఎందుకు రావలసివచ్చింది? బిహార్‌లో పరిపాలన సక్రమంగా లేకపోవడం వల్లనే అని చెప్పక తప్పదు. అక్కడి బ్యూరాక్రసీ వ్యాపారవేత్తలకు అనుకూలంగా వ్యవహరించి రాష్ట్రానికి మేలు చేయడానికి బదులు, వారి నుంచి స్వార్థానికి డబ్బు గుంజుకోవడానికే ఎక్కువ ప్రాధాన్యమివ్వడం పరిపాటి. తత్కారణంగానే బిహారీల వలసలు. పరిష్కారమేమిటి? కార్మికులను సరఫరా చేసే రాష్ట్రాలలో పరిపాలనా పరిస్థితులను మెరుగుపరచడమే. వ్యాపారవేత్తలు, నిపుణ కార్మికులు స్వరాష్ట్రంలోనే ఉండేలా పాలనా వ్యవస్థలను తీర్చిదిద్ది సుపరిపాలనను అందించాలి. అప్పుడే కార్మికులు, పారిశ్రామికవేత్తలు రాష్ట్రాభివృద్ధికి దోహదం చేయగలుగుతారు. తమ పాలన అధ్వాన్నంగా ఉన్నప్పుడు వలసలను వ్యతిరేకించడం వల్ల కార్మికులను సరఫరా చేసే రాష్ట్రాలకు ఎటువంటి ప్రయోజనం సమకూరదు. రాష్ట్రాభివృద్ధికి దోహదం జరగదు. ఈ వాస్తవాలను దృష్టిలో ఉంచుకుని వలసలను మనం స్వాగతించాలి. పాలనా పరిస్థితులను విధిగా మెరుగుపరచాలి. అప్పుడు మాత్రమే ఆర్థికాభివృద్ధి, ప్రజాసంక్షేమం సుసాధ్యమవుతాయి.

# హక్కుల రక్షణ పాలకుల బాధ్యత




ప్రభుత్వాలు రూపొందించే సాధారణ చట్టాల కంటే పౌరుల ప్రాథమిక హక్కులు సర్వోత్కృష్టమైనవి. వాటికి న్యాయరక్షణ ఉంటుంది. భారత రాజ్యాంగం భారత పౌరులకు అనేక ప్రాథమిక హక్కులు కల్పించింది. ఆ హక్కులు ప్రతి ఒక్కరికీ సమకూరేలా బాధ్యత వహించడం ప్రభుత్వ విధ్యుక్త ధర్మం. మరి ఈ కర్తవ్యాన్ని పాలకులు సక్రమంగా నిర్వర్తిస్తున్నారా? లేదు. పైగా ప్రాథమిక విధుల గురించి ప్రస్తావిస్తున్నారు!రాజ్యాంగం ప్రసాదించిన ప్రాథమిక హక్కుల నుంచి లబ్ధి పొందడంలో అవ్యక్తంగా లేదా సూచనప్రాయంగా ఉన్న ఒక సత్యం ఏమిటంటే ఇతరులు కూడా ఆ హక్కులను సమస్థాయిలో పొందగలిగేలా మీరు బాధ్యత వహించాలి. నిజానికి దీనిని ఒక విధిగా పేర్కొనవలసిన అవసరం లేదు. రాజ్యాంగంలోని ప్రాథమిక విధుల అధికరణ (51–ఎ) కూడా దీన్ని ప్రస్తావించలేదు. తల్లిదండ్రులు, ఇరుగు పొరుగువారు, సహచరులు, విశాల సమాజంలోని ప్రతి ఒక్కరి పట్ల ప్రతి ఒక్కరు నిర్వర్తించాల్సిన బాధ్యతలనే రాజ్యాంగ పరిభాషలో 'విధులు' (డ్యూటీస్)గా పేర్కొంటారు. మన రాజ్యాంగం అధికరణ 51–ఎ ద్వారా దేశ పౌరులకు 11 విధులను నిర్దేశించింది. అవి: (1) భారత రాజ్యాంగానికి బద్ధులై ఉండాలి. జాతీయ పతాకాన్ని, రాజ్యాంగ ఆశయాలను, రాజ్యాంగ సంస్థలను గౌరవించాలిబీ (2) భారత స్వాతంత్ర్యోద్యమానికి స్ఫూర్తినిచ్చిన మహోన్నత ఆశయాలను అనుసరించాలిబీ (3) భారతదేశ సార్వభౌమాధికారాన్ని, సమైక్యతను గౌరవించాలి, సంరక్షించాలిబీ (4) భారత్‌ను సంరక్షించుకోవాలి. అవసరం ఏర్పడినప్పుడు లేదా ప్రభుత్వం కోరినప్పుడు ప్రభుత్వానికి సేవలందించాలిబీ (5) మత, ప్రాంతీయ, వేర్పాటువాద, భాషాపరమైన సంకుచిత భావాలకు అతీతంగా సోదరభావాన్ని, స్నేహపూర్వక వాతావరణాన్ని పెంపొందించాలి. స్త్రీల గౌరవాన్ని కించపరిచే పద్ధతులు, చర్యలను నిరసించాలిబీ (6) విభిన్న సంస్కృతుల సమ్మిళితమైన మన గొప్ప సాంస్కృతిక వారసత్వాన్ని సంరక్షించాలిబీ (7) అడవులు, సరస్సులు, నదులు, వన్యమృగాలతో సహా మన జాతీయ పర్యావరణాన్ని సంరక్షించాలిబీ సమస్త జీవుల యెడల ప్రేమానురాగాలను కలిగి ఉండాలిబీ (8) శాస్త్రీయ దృక్పథాన్ని, మానవతావాదాన్ని జిజ్ఞాసను, సంస్కరణవాదాన్ని పెంపొందించాలిబీ (9) హింసావాదాన్ని వ్యతిరేకించి, ప్రభుత్వ ఆస్తులను సంరక్షించాలిబీ (10) వ్యక్తిగతంగాను, సమష్టి కృషి ద్వారాను ఉన్నత శిఖరాలను అధిరోహించటం ద్వారా దేశ ఔన్నత్యాన్ని పెంపొందించాలిబీ (11) 6 నుంచి 14 సంవత్సరాల వయస్సు లోపు పిల్లలకు విద్యావకాశాలను కల్పించటం ఆ పిల్లల తల్లిదండ్రుల లేక సంరక్షకుని బాధ్యత (86వ రాజ్యాంగ సవరణ ద్వారా ఈ నిబంధనను చేర్చారు). వీటిని విశ్లేషణాత్మకంగా చూద్దాం.రాజ్యాంగం మూడవ విభాగంలో పొందుపరిచిన ప్రాథమిక హక్కులను అధికార వర్గాలు, అనధికార వ్యక్తులు విధిగా పాటించితీరాలి. ఇది కచ్చితంగా జరగనప్పుడు ఎవరైనా 'భారత రాజ్యాంగానికి బద్ధులై ఉండాలనే' మొదటి బాధ్యతను నిర్వర్తించడం ఎలా సాధ్యమవుతుంది? శాంతియుతంగా నిరసన తెలుపడమనేది స్వాతంత్ర్యోద్యమం నుంచి మనకు సంక్రమించిన వారసత్వం. గాంధీ శాసనోల్లంఘనోద్యమం, వివిధ ఆధిపత్యాలపై ?అంబేడ్కర్ నిశిత నైతిక విమర్శ ఆ ఉదాత్త పోరాట పద్ధతిని మనకు నేర్పాయి. మరింత స్పష్టంగా చెప్పాలంటే అధికారంలో ఉన్న వారికి నిజం చెప్పడం, ధర్మనిరతితో రాజధర్మాన్ని అంటే రాజ్యాంగ బాధ్యతను వారికి గుర్తుచేయడం అనేది మన జాతీయ వారసత్వం. 'భారత స్వాతంత్ర్యోద్యమానికి స్ఫూర్తినిచ్చిన మహోన్నత ఆశయాలను అనుసరించడమనే' విధిని నిర్వర్తించేందుకు ఆ వారసత్వాన్ని నిలబెట్టుకోవడం తప్పనిసరి. సాయుధ బలగాలకు స్వేచ్ఛా స్వాతంత్ర్యాలు ఇవ్వడం, అల్లర్లకు పాల్పడిన మూకలను శిక్షించకుండా వదిలివేయడం, విద్వేషాలను రెచ్చగొట్టడంతో పాటు సామూహిక హత్యాకాండకు పిలుపునిచ్చేందుకు రాజకీయవేత్తలు తెగించడం మొదలైనవి 'జాతి సార్వభౌమాధికారాన్ని, సమైక్యతను గౌరవించడం, సంరక్షించడం' అనే విధి నిర్వహణకు ఎలా దోహదం చేస్తాయి? 'దేశాన్ని కాపాడుకునేందుకు సేవలు అందించాలనే' విధిని ప్రభుత్వానికి సేవలు అందించగా అర్థం చేసుకుంటే ఎలా? ప్రజాశ్రేయస్సుకు మాత్రమే పౌరులు సేవలు అందించాలి. ఆ సేవలు ప్రభుత్వ నిరంకుశత్వ పోకడలను ప్రశ్నించేవి అయినా సరే ఆ విధిని అలాగే నిర్వర్తించి తీరాలి.ధర్మ సంసద్ అనేది రాజ్యాంగం నిర్దేశించిన ఐదవ, ఆరవ ప్రాథమిక విధుల ప్రత్యక్ష ఉల్లంఘనే అని నిష్కర్షగా చెప్పి తీరాలి. ముస్లింలను సామూహికంగా ఊచకోత కోయాలని అధికారపక్షం వారే పిలుపునివ్వడాన్ని బాధ్యతాయుతమైన పదవులలో ఉన్నవారు ఇప్పటికీ ఎందుకు ఖండించలేదు? ఏడవ ప్రాథమిక విధి విషయంలో జస్టిస్ బి. సుదర్శన్ రెడ్డి పన్నెండు సంవత్సరాల క్రితం ఒక కేసులో ఇచ్చిన తీర్పును మనం తప్పక గుర్తుచేసుకోవాలి. 'నిర్దిష్ట సహజ వనరులపై జాతి–రాజ్యాల సార్వభౌమిక హక్కులు ధర్మకర్తృత్వపరమైనవే గానీ యాజమాన్య సంబంధమైనవి కావు' అని ఆ గౌరవనీయ న్యాయమూర్తి స్పష్టం చేశారు. మరి ప్రభుత్వం ఈ యథార్థాన్ని అర్థం చేసుకుందా? హిందూ మత ఆచార కాండకు, ఆలయాల పునరుద్ధరణ, కొత్త కోవెలల నిర్మాణానికి మున్నెన్నడూ లేని విధంగా ప్రభుత్వ నిధులను వినియోగిస్తున్నారు. ఇదే సమయంలో మత మైనారిటీలపై బహుముఖంగా దాడులు జరుగుతున్నాయి. వారి దేశభక్తిని ప్రశ్నిస్తూ అనేక నిందలు మోపుతున్నారు. ఇదంతా ఎనిమిదవ ప్రాథమిక విధిని నగ్నంగా కాలరాచివేయడమే కాదూ? ముస్లిం మైనారిటీల పట్ల హింసాత్మక చర్యలను ప్రోత్సహించడం తొమ్మిదవ ప్రాథమిక విధిని పరిహసించడమే కాదూ. జాతికి స్ఫూర్తిదాయకాలైన చారిత్రక కట్టడాలను ప్రభుత్వమే ధ్వంసం చేయడం రాజ్యాంగ విహితమేనా? అవతారిక (ప్రియాంబుల్), ప్రాథమిక హక్కులు, ఆదేశిక సూత్రాలు భారత రాజ్యాంగ మూడు నైతిక పునాదులు. ఈ త్రయం విశిష్టత గురించి జస్టిస్ సుదర్శన్ రెడ్డి ఇలా వివరించారు: '(1) సమష్టి మానవ ఆకాంక్షలను రాజ్యాంగ మున్నుడి సమున్నతంగా వ్యక్తం చేసింది. జాతీయ లక్ష్యాలుగా వాటిని నిర్దేశించడం ద్వారా జాతి అస్తిత్వానికి కారణాలను విశదం చేసింది. (2) వ్యక్తులకు, సామాజిక సమూహాలకు ప్రాథమిక హక్కులు వివిధ అనివార్య స్వేచ్ఛా స్వాతంత్ర్యాలను సమకూర్చాయి. పౌరులు వాటిని పొందడానికి అవరోధాలుగా ఉన్న వ్యవస్థీకృత లొసుగులను, సామాజిక ఆర్థిక పరిస్థితులను తొలగించి, రాజ్యాంగ మున్నుడిలో పేర్కొన్న లక్ష్యాలను సాధించడం రాజ్య వ్యవస్థ విధ్యుక్త ధర్మమని ప్రాథమిక హక్కులు స్పష్టం చేశాయి. (3) ప్రభుత్వ విధానాలకు మార్గదర్శకాలు ఆదేశిక సూత్రాలు. సుపరిపాలనకు అవి మౌలిక సూత్రాలు. జాతి సర్వతోముఖాభివృద్ధికి వాటిని అనుసరించడం తప్పనిసరి. అది జరిగినప్పుడు మాత్రమే రాజ్యాంగ మున్నుడిలోని లక్ష్యాలు నెరవేరడం, ప్రతి ఒక్కరికీ ప్రాథమిక హక్కులు సమకూరడం జరుగుతుంది'. సౌభ్రాతృత్వం ఒక ఉదాత్త మౌలిక విలువ. దానిని మనం ఆచరించి తీరాలి. వివక్షను, అస్పృశ్యత, దాని బహురూపాలైన అణచివేతలను, దోపిడీని నిర్మూలించి తీరాలి. వాస్తవ, శాశ్వత సమానత్వాన్ని సాధించేందుకు అంకితమవ్వాలి. మానవ హుందా, స్వేచ్ఛా స్వాతంత్ర్యాలు, జాతీయ ప్రయోజనాలను సంరక్షించాలి. రాజ్యాంగం పట్ల మన నిబద్ధతను నిరూపించే అంశాలివి. సామాజిక, ఆర్థిక రంగాలలో అనేకానేక అసమానతలను తొలగించడం, ప్రభుత్వం నిరంకుశాధికారాల (రాజ్యాంగ నిబంధనలను ఉద్దేశపూర్వకంగా వక్రీకరించడం ఇందులో ఒక భాగం మాత్రమే)ను చెలాయించకుండా అడ్డుకోవడం రాజ్య వ్యవస్థ బాధ్యతలు. అయితే అధికారంలోకి వచ్చిన ప్రభుత్వాలు ఆ రెండు బాధ్యతలతో పాటు తమ పాలనకు ఆదేశిక సూత్రాలను అనుసరించడమనే విధ్యుక్త ధర్మాన్ని పూర్తిగా విస్మరిస్తున్నాయి. మరి మన ప్రస్తుత పాలకులు హక్కుల కంటే 'విధుల' గురించే ఎక్కువగా మాట్లాడుతున్నారు. ధర్మోపన్యాసాలు చేస్తున్నారు. చికాకు కలిగిస్తున్న ఈ పరిస్థితుల్లో రాజ్యాంగ నిర్మాత బాబాసాహెబ్ అంబేడ్కర్ వివేక వాణిని గుర్తుచేసుకోవడం సముచితంగా ఉంటుంది. ఆయన ఇలా అన్నారు: 'రాజ్యాంగం దేశానికి శాసన నిర్మాణ శాఖ, కార్యనిర్వాహక శాఖ, న్యాయవ్యవస్థలను సమకూరుస్తుంది. ఏ నిర్దిష్ట రాజకీయ పార్టీని అధికారంలోకి తీసుకువచ్చేందుకు అది సాధనం కాదు. అయితే ఎవరు అధికారంలోకి వచ్చినా తమ ఇష్టానుసారం వ్యవహరించేందుకు వీలులేదు. ఆ పార్టీ తప్పనిసరిగా ఆదేశిక సూత్రాలను అనుసరించి తీరాలి. వాటిని ఉల్లంఘించడం జరిగితే, అందుకు న్యాయస్థానంలో సమాధానం చెప్పుకోవలసిన అగత్యం అధికార పార్టీ నాయకులు, ప్రభుత్వాధినేతలకు ఉండకపోవచ్చు. అయితే ఎన్నికల సమయంలో వారు ఓటర్లకు అనివార్యంగా తమ రాజ్యాంగ విరుద్ధ ప్రవర్తనకు వివరణ ఇచ్చుకోవలసి ఉంటుంది. మితవాదపక్షాలు అధికారాన్ని కైవసం చేసుకున్నప్పుడు ఈ ఆదేశిక సూత్రాల విలువ ఏమిటో తప్పక తెలిసివస్తుంది'. రాజ్యాంగ నైతిక పునాదుల త్రయాన్ని మనం ఔదలదాల్చాలి. ఇది తప్పనిసరి. ఆ సంవిధానం నిర్దేశించిన ప్రాథమిక విధులను మరో వాస్తవిక రీతిలో అర్థం చేసుకోవాలి. ఆ కొత్త అవగాహనను మనం ఆచరణలో చూపడం చాలా ముఖ్యం. మన ప్రజాస్వామిక గణతంత్ర రాజ్యంలో ఉన్నత పదవులను నిర్వహిస్తున్న వారి విధులను అర్థం చేసుకునేందుకు ప్రాథమిక విధుల అధికరణ చారిత్రక నేపథ్యం మనకొక విలువైన పాఠాన్ని నేర్పుతుంది. అలాగే పాలకుల విధులపై సరైన అవగాహనకు ఆదేశిక సూత్రాలూ చాలా ఉపయుక్తమైనవి. ప్రాథమిక హక్కులకు కాకుండా ప్రాథమిక విధులు పాటించేందుకు ప్రజలు ప్రాధాన్యమివ్వాలని పాలకులు చేస్తున్న ఉపదేశాల పట్ల మనం అప్రమత్తం అవ్వాల్సిన అవసరముంది. ప్రభుత్వ విధానాలను రూపొందించడంలో రాజ్యాంగం ఆదేశిక సూత్రాల రూపేణా తమకు నిర్దేశించిన విధులను పాలకులు ఎట్టి పరిస్థితులలోనూ త్యజించకుండా చూడవలసిన బృహత్తర బాధ్యత చైతన్యశీల పౌరులపై ఉంది.

## యుద్ధాన్ని నిరసించే యుద్ధం !

దాడికి తెగబడడానికి
మీ కారణాలు మీకుండొచ్చు
కన్నీటి కెరటాలతో నిత్యమూ
కల్లోలపడే ప్రపంచ ప్రజా సముద్రాన్ని
నల్ల సముద్రపు చమురు తెట్టులో
ముంచేశారే!?
యుక్రేన్ పైనున్న చుక్కల ఆకాశాన్ని
రక్తపు చుక్కల ఆకాశంగా మార్చేశారే!?

నాటో నాటకాలో, పూతన పన్నాగాలో
మీ యుద్ధ హేతువులు మీకుండొచ్చు –
ప్రశాంత సూర్యోదయమే అకస్మాత్తుగా
మసి ముద్దల్లాంటి కిరణాలను విసిరినప్పుడు
నింగీ నేలా ఒకేసారి మెరుపు మోతలై
బీభత్సాన్ని కురిసినప్పుడు
ప్రాణాలు అరచేతిలో పెట్టుకుని
ఏ బంకర్లోకో కన్నీళ్లతో పరుగులు తీసే
భీతి చిప్పిల్లిన కళ్ళు..
దయలేని ప్రేక్షక ప్రపంచం మీద
దుమ్మెత్తి పోస్తాయి!

శత్రు వినాశనం పేరుతో
సొంత ప్రజలను బలి చేయడంలో
మీ రహస్య ప్రయోజనాలు మీకుండొచ్చు
–
ప్రతి పొరుగు దేశాన్నీ
కంబళి కప్పిన ముళ్ళ పొదలా చూసేవాడికి
చుట్టున్నవన్నీ శత్రు దేశాలే!
పక్కనేల సార్వభౌమ రాజ్యాధికారం
పుచ్చుబుర్రకు పుండులా తోచేవాడికి
యుద్ధమే గత్యంతరం!

చిమ్నీ కళ్ళతో సెకలించి
శతఘ్ని నవ్వులతో చర్చలకని పిలవడానికి
మీ వ్యూహాలు మీకుండొచ్చు –
ఓడిపోతామని తెలిసినా
లొంగుబాటును అసహ్యించుకునే
బాధితులు
స్వచ్ఛందంగా సైనిక జాబితాలో చేరుతారు
సాపేక్షంగా కురచ చేతులు కూడా
గైడెడ్ మిస్సైల్‌ను కూల్చే కొత్త
వ్యూహాలౌతాయి
నిరాయుధులే యుద్ధాన్ని బంధించే
తెగువగల ఆయుధాలౌతారు!

నేతల యుద్ధోన్మాదానికి
నెత్తుటి ముద్దలై మిగిలేకన్నా
దేశమేదైనా ప్రజలెవరైనా



యుద్ధాన్ని నిరసించడమే
21వ శతాబ్దపు పౌరవిధి!

కంచరాన భుజంగరావు
9441589602

# కోటప్పకొండకు వెళ్ళే ప్రభల వద్ద డా.చదలవాడ అరవింద బాబు సందడి





నరసరావుపేట.ప్రజాపాలన :నరసరావుపేట మండలంలో యలమంద,చింతలపాలెం, చిన్నతురకపాలెం,కేసానుపల్లి గ్రామాలలో మంగళవారం నరసరావుపేట నియోజకవర్గ టీడీపీ ఇన్-చార్జ్ డా.చదలవాడ అరవింద బాబు పర్యటించారు.ఆయా గ్రామాలకు విచ్చేసిన డా.చదలవాడకు టీడీపీ నాయకులు,కార్యకర్తలు,గ్రామస్తులు ఘనంగా స్వాగతం పలికారు.మహాశివరాత్రి పర్వదినం సందర్భంగా కోటప్పకొండ తిరునాళ్ళను పురస్కరించుకుని ఆయా గ్రామాల్లో ఏర్పాటు చేసిన ప్రభల వద్ద డా.చదలవాడ అరవింద బాబు సందడి చేశారు.ఆయా గ్రామాల్లో ప్రభలు ఉన్న ట్రాక్టర్లను స్వయంగా నడిపి చేదుకో.. కోటయ్యా.. చేదుకో.. అంటూ శివ నామాన్ని స్మరిస్తూ ముందుకు సాగి కార్యకర్తలను,నాయకులను ఉత్సాహపరిచారు.కోటప్పకొండ రోడ్డు మార్గంలో మంచినీటి చలివేంద్రాలలో,మజ్జిగ పంపిణీ కార్యక్రమాలకు డా.చదలవాడ హాజరై భక్తులకు మంచి నీటిని,మజ్జిగను స్వయంగా అందించి ఆకలిగొన్న ప్రజలకు అల్పాహారాన్ని,భోజనాన్ని అందించి ప్రజలకు సేవలందించడంలో తన సేవా దాతృత్వాన్ని చాటుకున్నారు. అనంతరం కోటప్పకొండ రోడ్ లో వెంగళరెడ్డి కాలని నందు టీడీపీ నాయకులు అలీ,తిమ్మి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మజ్జిగ,మంచినీటి చలివేంద్రాలను ప్రారంభించారు. పలువురు వృద్దులు కాలి నడకన కోటప్పకొండకు నీరసంతో వెళ్ళడాన్ని గమనించిన చదలవాడ వారిని చూసి చలించిపోయారు. తమ అనుచరులను వారి వద్దకు పంపి వారికి మజ్జిగ ప్యాకెట్లను,మంచినీటిని,భోజనాన్ని అందించారు.ఎండ తీవ్రత ఎక్కువగా ఉండటంతో వడదెబ్బ తగలకుండా వారికి జాగ్రత్తలను సూచించారు.

అనంతరం కోటప్పకొండలో గల వడ్డెర,కమ్మ,కాపు,నాయి బ్రాహ్మణ పలు అన్నదాన సత్రములను సందర్శించి అన్నదాన కార్యక్రమం ప్రారంభించారు.అదే విధంగా మండలంలో చిన్నతురకపాలెం గ్రామంలో టీడీపీ నాయకులు కోటప్పకొండకు వచ్చే భక్తులకు ఏర్పాటు చేసిన పులిహోర పంపిణీ కార్యక్రమాన్ని డా.చదలవాడ అరవింద బాబు ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు వేల్పుల సింహాద్రి యాదవ్,కడియాల రమేష్,వెన్న బాలకోటి రెడ్డి,వాసిరెడ్డి రవి, కొల్లి బ్రహ్మయ్య,కడియాల తాండవ కృష్ణ,సైదా వలి,బడే బాబు, రాయల్ శ్రీను,అమర్,లక్ష్మీ నారాయణ,చల్లా సుబ్బారావు, కొండ్రతి సాంబయ్య,కొర్నేపాటి సంజీవ్ రావు,మబు,తిరుమలశెట్టి నరసింహారావు,సుభని తదితరులు పాల్గొన్నారు.

## కడియపులంక గ్రామంలో మహా శివరాత్రి వేడుకల్లో వైఎస్ఆర్ పార్టీ కోఆర్డినేటర్ చందన నాగేశ్వరరావు




రాజమహేంద్రవరం రూరల్: ప్రజాపాలన ప్రతినిధి: కడియం మండలం కడియపులంక గ్రామంలో మహా శివరాత్రి వేడుకల్లో రాజమహేంద్రవరం వైఎస్ఆర్ పార్టీ కోఆర్డినేటర్ చందన నాగేశ్వరరావు పాల్గొన్నారు.చందన నాగేశ్వర్ పాత పూల మార్కెట్ లో గల ఆంజనేయస్వామి ఆలయం 65వ వార్షికోత్సవ వేడుకల్లో పాల్గొని ఆంజనేయస్వామి వారిని దర్శించుకున్నారు.అనంతరం అన్నసమారాధన కార్యక్రమంలో పాల్గొని భక్తులకు వడ్డించారు. హరి హర క్షేత్రంలో శివాలయం, కనకదుర్గాదేవి, వెంకటేశ్వర స్వామి, సాయి బాబా ఆలయాలను దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో నర్సరీ అసోసియేషన్ మాజీ అధ్యక్షులు పల్ల సుబ్రమణ్యం, సొసైటీ ఛైర్మన్ తిరుమలశెట్టి శ్రీనివాస్, డైరెక్టర్ వార రాము,ఎంపీటీసీ అన్నందేవుల దుర్గరావు, వుటూకురి గోవింద్,కొత్తపల్లి శివాజీ, నాగిరెడ్డి రాము, యిలి సత్తిబాబు, బోడపాటి సత్తిబాబు, పంతం తాతాజి,దొడ్డ బుజ్జి, అరిగెల జాన్ బాబు తదితరులు పాల్గొన్నారు.

## మహా శివరాత్రి పర్వదినాన శివాలయాలకు పోటెత్తిన భక్తులు



పి గన్నవరం,ప్రజా పాలన ప్రతినిధి.. మహా శివరాత్రి పర్వదినం పురస్కరించుకొని తెల్లవారుజాము నుండే శివాలయాలు భక్తుల శివనామస్మరణతో హోరెత్తాయి. పి.గన్నవరం మండలం లోని శివాలయాల న్నీ భక్తులతో కిక్కిరిసిపోయాయి. శివాలయాల ప్రాంగణంలో శివుని యొక్క లింగాకారాలను రక రకాల పళ్ళు, పుష్పాలు అరటి డిప్ప లతో ఎంతో అందంగా అధిష్టించిన లింగ రూపాలు చూపరులను సైతం ఆకుట్టుకునే విధంగా ఉన్నాయి. పి గన్నవరం లోని ప్రసిద్ధిగాంచిన గరుడేశ్వర స్వామి ఆలయంలో తెల్లవారుజామున మూడు గంటల నుండే అభిషేకాలు మొదలయ్యాయి. భక్తులు స్వామివారిని దర్శించుకుని మొక్కులు తీసుకున్నారు. ఒక భక్తుడు వెండి నాగాభరణం ను గరుడేశ్వర స్వామి కి బహూకరించాడు. భక్తులందరూ అధిక శాతంలో మాస్క్ ధరించుకొని స్వామివారిని దర్శించుకున్నారు. గత సంవత్సరం కంటే ఈ సంవత్సరం అధిక శాతంలో స్వామిని దర్శించుకున్నారని ఆలయ ప్రధానార్చకులు తెలిపారు. ధర్మకర్తల మండలి చైర్మన్ పాబోలు కృష్ణమూర్తి మాట్లాడుతూ స్వామి వారి ఆస్తులు అన్యాక్రాంతం అవుతున్న తరుణంలో హై స్కూల్ కి వెళ్లే రోడ్డు లో ఆలయ భూములకు కంచె వేస్తున్నామని, ఆక్రమణకు గురైన స్థలాలను అధికారుల ఆదేశాలతో తొలగించి షాపింగ్ కాంప్లెక్స్ కట్టే విధంగా చర్యలు తీసుకుంటామని తెలియజేశారు.

## మంచు తెరలు వీడలేదు.. సూర్యుడు తొంగి చూడలేదు..



సత్తనపల్లి ప్రజా పాలన :పొద్దు పొడవక ముందే..పల్లె నిద్ర నుంచి లేచి ఒళ్ళు విరువక ముందే...వృద్ధుల మోములో చిరునవ్వు చిగురించాయి..ఒంటరి మహిళలో ఆనందం తొణికిసలాడింది. వికలాంగులకు నేనున్నానంటూ భరోసా ఇచ్చిన ముఖ్యమంత్రి జగన్మోహన రెడ్డి మంజూరు చేసిన పింఛన్లను శాసనసభ్యులు అంబటి రాంబాబు స్వయంగా తన హస్తాలతో 887 మందికి ఇంటింటికి తిరిగి నందిగామ గ్రామంలో అందిస్తున్న వైనమిది. పింఛను అందుకుంటున్న లబ్ధిదారుల సాధకబాధకాలు తెలుసుకొని వారికి అండగా ఉంటామని తెలియజేస్తూ.. ధైర్యమిస్తూ.. ప్రభుత్వసాయం నేరుగా అందిస్తున్నారు. ఆయనతో పాటు ఎఎం సి చైర్మన్ ,రూరల్ మండల పార్టీ అధ్యక్షులు రాయపాటి పురుషోత్తమరావు, జిల్లా రైతు సలహా మండలి సభ్యులు కళ్ళం విజయభాస్కర రెడ్డి, ఇతర ప్రజాప్రతినిధులు, నాయకులు ఉన్నారు.

## ముక్కంటి కరుణా కటాక్షాలు ప్రజలపై ఎల్లవేళలా ఉండాలి: ఎమ్మెల్యే మల్లాది విష్ణు



విజయవాడ,ప్రజాపాలన ప్రతినిధి :మహాశివరాత్రి పర్వదినం సందర్భంగా సెంట్రల్ నియోజకవర్గంలోని శివాలయాలన్నీ ఆధ్యాత్మిక శోభను సంతరించుకున్నాయి. గవర్నర్ పేటలోని శ్రీ కాశీ విశ్వేశ్వర అన్నపూర్ణ దేవస్థానం భక్తజన సంద్రమైంది. తెల్లవారు జామునుంచే పెద్ద సంఖ్యలో భక్తులు శివయ్యను దర్శించున్నారు. తేజో లింగానికి మహారుద్ర, చతుర్వేద మంత్రోచ్ఛారణల మధ్య పాలు, పవిత్ర జలాలతో అర్చకులు అభిషేకాలు నిర్వహించారు. అనంతరం బిల్వ పత్రాలను శివలింగానికి సమర్పించారు. ఈ పూజాది కార్యక్రమాలలో ఎమ్మెల్యే మల్లాది విష్ణు పాల్గొన్నారు. తొలుత ఆలయ ప్రాంగణంలోని విఘ్నాధిపతికి ఆది పూజ నిర్వహించారు. మహా శివరాత్రి ఉపవాస పూజలను భక్తి ప్రపత్తులతో నిర్వహిస్తున్న భక్తులకు శివుని కరుణా కటాక్షాలు ఎల్లవేళలా ఉండాలని కాంక్షించారు. అనంతరం భక్తులకు స్వామి వారి ప్రసాద వితరణ చేశారు. కార్యక్రమంలో డివిజన్ ఇంఛార్జి ఆత్మకూరు సుబ్బారావు, డివిజన్ కోఆర్డినేటర్ ఒగ్గు విక్కీ, నాడార్స్ శ్రీను, రామ్ పిఎస్ఆర్, నిఖిల్ సూద్, ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## తెదేపాలోకి చేరికలు



నరసాపురం, మార్చి1 (ప్రజాపాలన ప్రతినిధి) : నరసాపురం మండలం లక్ష్మణేశ్వరం గ్రామంలో తెలుగుదేశం పార్టీ నేత కోలపర్తి శివకృష్ణ ఆధ్వర్యంలో నరసాపురం నియోజకవర్గ తెదేపా ఇంచార్జి పొత్తూరి రామరాజు సమక్షంలో మంగళవారం ఇతర పార్టీలకు చెందిన బండి శ్రీనివాసరావు, గుంటూరు ఏసుబాబు, నున్న బోయిన సత్యనారాయణ, కుక్కల గణేష్ లు తెలుగుదేశం పార్టీలో చేరారు. ఈ సందర్భంగా పొత్తూరి రామరాజు వారికి పార్టీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఏఎంసీ చైర్మన్లు రాయుడు శ్రీరాములు, కొప్పాడ రవీంద్రనాథ్, పట్టణ అధ్యక్ష, కార్యదర్శులు జక్కం శ్రీమన్నారాయణ, కొల్లు పెద్దిరాజు, పార్టీ నేతలు అధికారి ఆనంత రామారావు, భూపతి మంగయ్య నాయుడు, కోరాడ పాపారావు, పట్టణ మహిళా అధ్యక్షురాలు కొలచన పద్మ, పట్టణ బిసి సెల్ అధ్యక్షులు పెంద్ర శ్రీను, లక్ష్మణేశ్వరం గ్రామ తెదేపా నేతలు ఎంపీటీసీ శీలం హరికృష్ణ, కడలి మోహన్ రావు, పెచ్చెట్టి శ్రీను, పిల్లి రామాంజనేయులు, కోలపర్తి వెంకటేశ్వరరావు, గుంటూరు సత్యనారాయణ, దొంగ మురళి తదితరులు పాల్గొన్నారు.

## మహాశివరాత్రి పర్వదినం సందర్భంగా నేడు ఐలురు లో స్వామివారిని దర్శించుకున్న పామర్రు నియోజకవర్గ శాసనసభ్యులు కైలే అనిల్ కుమార్



పామర్రు, ప్రజాపాలన ప్రతినిధి మార్చి1: తోట్లవల్లూరు మండలంలోని ఐలురు గ్రామంలో మహాశివరాత్రి పండుగ సందర్భంగా కరకట్ట వద్ద వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు ఆధ్వర్యంలో శివాలయాన్ని దర్శించుకొని భక్తులకు తీర్ధ ప్రసాదాలు పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించి అనంతరం, మండల వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు వారు ఏర్పాటు చేసిన ఉచిత మజ్జిగ పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించి, ( దక్షిణ కాశీగా పిలవబడే ) గ్రామంలో ఐలురు మహా శివరాత్రి పర్వదినం (పండుగా) సందర్భంగా శ్రీ శ్రీ రామేశ్వర స్వామి దేవస్థానం, మరియు శ్రీ రఘునాయక స్వామి వారి దేవస్థానం స్వామి వారి సన్నిధిలో స్వామి వారిని దర్శించుకొని తదుపరి ప్రత్యేక పూజా మరియు అభిషేకం కార్యక్రమం లో పాల్గొన్న పామర్రు నియోజకవర్గ శాసనసభ్యులుకైలే అనిల్ కుమార్ మరియు కృష్ణా డివిజన్ ఏపీఎస్ ఆర్టీసీ చైర్మన్ తాతినేని పద్మావతికార్యక్రమంలో పాల్గొన్న మండల వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు అభిమానుల, పాల్గొన్నారు.




**పామర్రు టౌన్ వ్యవసాయ మార్కెట్ నందు వరి కోత మిషన్ (హార్వెస్టర్) ను ప్రారంభించిన పామర్రు నియోజకవర్గ శాసనసభ్యులు కైలే అనిల్ కుమార్ కార్యక్రమంలో పాల్గొన్న పామర్రు మండలం వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు.**

## కథల పోటీ విజేతలకు బహుమతి ప్రదానోత్సవ సభ



విజయవాడ,ప్రజాపాలన ప్రతినిధి : మల్లెతీగ మరియు చిన్ని నారాయణరావు ఫౌండేషన్ సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహించిన కథల పోటీ విజేతలకు బహుమతి ప్రదానోత్సవ సభ మార్చి 6న ఆదివారం ఉదయం విజయవాడ ఠాగూర్ స్మారక గ్రంథాలయం ఆడిటోరియంలో జరుగుతుంది. ఈ సభకు ముఖ్య అతిధిగా ఆంధ్రప్రదేశ్ పూర్వ ఉపసభాపతి డా మండలి బుద్ధప్రసాద్ హాజరవుతారు. అతిధులుగా ఏపీ మైనారిటీ వెల్ఫేర్ కమిషనర్ ఎఎండి ఇంతియాజ్, ఆంధ్రప్రదేశ్ గ్రంథాలయ పరిషత్ చైర్మన్ మందపాటి శేషగిరిరావు, అరసం జాతీయ కార్యదర్శి పెనుగొండ లక్ష్మీనారాయణ, నవలా రచయిత శ్రీరామకవచం సాగర్, కృష్ణాజిల్లా గ్రంథాలయ సంస్థ చైర్ పర్సన్ టి.జమలాపూర్ణమ్మ పాల్గొంటారు. ఈ సభలో సుప్రసిద్ధకవి శిఖామణి, సుప్రసిద్ధ రచయిత, విమర్శకులు శ్రీరామకవచం సాగర్, సుప్రసిద్ధ కవి ఏటూరి నాగేంద్ర రావు, మల్లెతీగ సంపాదకులు కలిమిశ్రీ లకు చిన్ని నారాయణరావు ఫౌండేషన్ వారి ఉగాది పురస్కారాలు ప్రదానం చేస్తారు.

## శివరాత్రి ఉత్సవాలలో పాల్గొన్న ఎమ్మెల్యే ముదునూరి



నరసాపురం, మార్చి 1 (ప్రజాపాలన ప్రతినిధి) : ప్రతీ ఒక్కరూ భక్తిభావం, సేవా దృక్పధం కలిగి ఉండాలని శాసనసభ్యులు ముదునూరి ప్రసాదరాజు అన్నారు. మంగళవారం మహాశివరాత్రి సందర్భంగా నరసాపురం మండలం లక్ష్మణేశ్వరం, మొగల్తూరు మండలం కాళీపట్నం వెస్ట్, ముత్యాలపల్లి గ్రామాలలో జరిగిన మహా శివరాత్రి ఉత్సవాలలో ఆయన పాల్గొని స్వామివార్ల దర్శనం చేసుకున్నారు.మహా శివరాత్రి ఉత్సవాలలో భాగంగా లక్ష్మణేశ్వరం గ్రామంలోని శ్రీ దుర్గా లక్ష్మణేశ్వర స్వామి వారి రథోత్సవ కార్యక్రమంలో శాసనసభ్యులు ముదునూరి ప్రసాదరాజు పాల్గొని రథోత్సవ కార్యక్రమాన్ని ప్రారంభించారు. శివరాత్రి ఉత్సవాలలో ఏర్పాటు చేసిన అన్నసమారాధన కార్యక్రమంలో పాల్గొని భక్తులకు అన్న ప్రసాదాలు వడ్డించారు. భక్తులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా ఘనంగా ఏర్పాట్లు చేసిన ఆలయ కమిటీ సభ్యులకు, గ్రామస్తులకు ప్రత్యేక అభినందనలు తెలిపారు.ఈ కార్యక్రమంలో పార్టీ నేతలు బర్రి శంకర్, మున్సిపల్ చైర్ పర్సన్ బర్రి శ్రీ వెంకటరమణ, దొంగ మురళీకృష్ణ,%అ%కంకటాల పెద్దిరాజు, చాగంటి సత్యనారాయణ, భూసారపు జయప్రకాష్, దేశింశెట్టి సురేష్, తిరుమాని వెంకట్రాజు, అంద్రాజు చల్లారావు, రేవు రాంబాబు, పొన్నమండ సూరయ్య, బర్రి సమోరు, జక్కంశెట్టీ ఏడుకొండలు, నాగ ముని, కవురు సుబ్రహ్మణ్యం, కవురు ఆదినారాయణ, కడలి ఆదినారాయణ, తదితరులు పాల్గొన్నారు.

## రామతీర్థం పుణ్యక్షేత్రం లో బిల్వపత్ర అర్చన



చీమకుర్తి (ప్రజాపాలన) : చీమకుర్తి సమీపాన దక్షణ కాశి గా పేరుగాంచిన మహా పుణ్య క్షేత్రం రామతీర్థం, మహా శివరాత్రి పర్వదిన సందర్భంగా రామతీర్థం పుణ్యక్షేత్రం లో బిల్వపత్ర అర్చన మరియు రుద్రాబిషేకం,ప్రతేక పూజలు వైభవంగా ఆలయ పూజారులు నిర్యహించారు భక్తులు దర్సనానికి క్యులైన్ లో బారులు తీరారు

## సర్వజనుల స్వర్గధామంగా బాపట్ల జిల్లాను తీర్చిదిద్దుకుందాం: కోన రఘుపతి



బాపట్ల ప్రజాపాలన ప్రతినిధి : బాపట్ల యాదవ సంక్షేమ సంఘ ఆత్మీయ సన్మాన సభలో లిఏపి డిప్యూటీ స్పీకర్ కోన రఘుపతి వైవిధ్య భరితమైన వనరులతో నిండి ఉన్న లిబాపట్ల జిల్లా – నూతన అవకాశాల ఖిల్లాగాలి మారుతుందనటంలో సందేహం లేదు. జిల్లా కేంద్రంగా మారిన బాపట్ల పట్టణంలో జిల్లా స్థాయి పరిపాలనా కార్యాలయాలతో పాటు, మెడికల్ కాలేజీ ఏర్పాటు అవుతుంది.సూర్యలంక తీరంలో టూరిజం అభివృద్ధితో విద్యా, వైద్య, పర్యాటక కేంద్రంగా బాపట్ల, మైనింగ్ వనరులతో అద్దంకి ప్రాంతం పారిశ్రామిక అభివృద్ధి కేంద్రంగా,వ్యాపార పంటలు, కూరగాయలు, ఆకుకూరల సాగుతో వేమూరు, పర్చూరు ప్రాంతాలు వ్యవసాయ, అనుబంధ మార్కెటింగ్ కేంద్రాలుగా, చీరాల వాడ్రేవు నుండి నిజాంపట్నం వరకు పోర్టు అభివృద్ధి ద్వారా మత్స్య సంపద ఎగుమతులతో చీరాల – రేపల్లె తీరం మొత్తం వాణిజ్య కేంద్రంగా,మొత్తంగా చూస్తే.....బాపట్ల జిల్లా సకల సదుపాయాలు, సర్వ హంగులతో బలమైన జిల్లాగా పరిఢవిల్లనున్నది.నూతన జిల్లాలో విధి నిర్వహణకు వచ్చే వేలాది మంది ఉద్యోగులకు సాదర స్వాగతం పలుకుదాం.బాపట్ల పార్లమెంటు పరిధిలోనిఅన్ని ప్రాంతాల నుండి ఇక్కడకి వచ్చే ప్రతి ఒక్కరినీ ఆదరించి,ఆహ్వానం పలుకుదా,ఈ సందర్భంలో కొన్ని ముఖ్యమైన విషయాలను బాపట్ల పౌరులు గుర్తుంచుకోవాలి.ఇంటి అద్దెలి అందుబాటులో ఉంటే ఉద్యోగులు ఫ్యామిలీతో వస్తారు..! లేదంటే డైలీ సర్వీస్ చేస్తారు.కాబట్టి అద్దెలు అమాంతం పెంచకూడదు. “భూమి” ఉన్నవాళ్లు రోజు రోజుకు ధరలు పెంచుకుంటూ పోతే, కొనేవాళ్లు వెనక్కి తగ్గి వెళ్ళే అవకాశం ఉంది..కాబట్టి ఎక్కడో ఒక చోట ఆగి, కొంత భాగం అమ్ముకొని, కొంత భాగం భవిష్యత్తు కోసం ఉంచుకోవచ్చు. ఇక్కడ పెట్టుబడి పెట్టి భూమి కొనే వాళ్ల సంఖ్య పెరిగినపుడే, ఇక్కడ మౌలిక సదుపాయాలు మరింతగా పెరుగుతాయి.అదే విధంగా వ్యాపార దుకాణాల అద్దెలు కూడా కొంత అందుబాటులో ఉంటేనే కొత్త వారు వచ్చి ఇక్కడ వ్యాపారాలు ప్రారంభిస్తారు.ఇది మన ప్రాంతంమన జిల్లా , మనందరి కల.! ఈ బంగారుబాతును జాగ్రత్తగా పెంచుకుంటే మన భావి తరాలకి సువర్ణ రాశులను ఇస్తూనే ఉంటుందని ప్రతి ఒక్కరూ అర్థం చేసుకోవాలిఅని కోన రఘుపతి. అన్నారు.

## లోక శ్రేయస్సే గిరి ప్రదక్షిణ పరమార్థం!



వినుకొండ (ప్రజాపాలన ప్రతినిధి): విశ్వహిందూ పరిషత్ ఆధ్వర్యంలో మహాశివరాత్రి పర్వదిన సందర్భంగా వినుకొండ కొండపై వేంచేసి ఉన్న శ్రీ రామలింగేశ్వర స్వామి వారి కొండ చుట్టూ గిరి ప్రదక్షణ కార్యక్రమం వైభవంగా జరిగింది.ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఉండాలని, లోకకల్యాణార్థం మహాశివరాత్రి సందర్భంగా మన వినుకొండ కొండపై వేంచేసిఉన్న శ్రీ రామలింగేశ్వరస్వామి వారిని కోరడమే గిరిప్రదక్షిణ కార్యక్రమ ఉద్దేశమని విశ్వహిందూ పరిషత్ జిల్లా అధ్యక్షులు శ్రీ భాగవతుల రవికుమార్ అన్నారు. గత ఐదు సంవత్సరాల నుండి విశ్వహిందూ పరిషత్ ఆధ్వర్యంలో గిరిప్రదక్షిణ కార్యక్రమాన్ని భక్తుల, ప్రజల సహకారంతో చేయడం జరుగుతోందని ప్రస్తుతం నిర్మాణంలో ఉన్న ఘాట్ రోడ్డు, గిరి ప్రదక్షిణ రోడ్డు మొదలైన అభివృద్ధి కార్యక్రమాలన్నీ గిరి ప్రదక్షణ కార్యక్రమం వంటి .. భక్తుల, ప్రజల సంకల్ప బలాల వల్ల భగవంతుని ఆశీస్సులతో జరుగుతున్నాయని ఆయన అన్నారు. ఉదయం 11–00 గంటలకు కొండ మెట్ల వద్దగల శ్రీ వరసిద్ధి వినాయక స్వామి దేవస్థానం వద్ద నుండి శివలింగానికి పూజ అనంతరం హర హర మహాదేవ శంభో శంకర ఓం నమశివాయ నినాదాలు మార్మోగగా భజన బృందాలు, భక్తులు కుటుంబ సమేతంగా పెద్ద ఎత్తున ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. కొండ చుట్టూ గిరి ప్రదక్షిణ అనంతరం యాత్ర తిరిగి లక్ష్మీ నరసింహ స్వామి వారి ఆలయం వద్ద భక్తులందరికీ తీర్థప్రసాద వితరణలతో ముగిసింది. విశ్వ హిందూ పరిషత్ వినుకొండ మండల అధ్యక్ష, కార్యదర్శులు శ్రీ గోనుగుంట్ల ఘంటారావు,శ్రీ గ్రంధిశిల సుబ్బారావుల ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో %ఎన్డూ% నాయకులు, కార్యకర్తలు, పలువురు పుర ప్రముఖులు, భక్తులు పాల్గొన్నారు.

## సహస్ర లింగేశ్వర స్వామికి ప్రత్యేక పూజలు చేసిన జిల్లా జడ్జి గిరిధర్



పొన్నూరు మార్చి01 ప్రజా పాలన ప్రతినిధి : మహాశివరాత్రి సందర్భంగా శ్రీ సహస్ర లింగేశ్వర స్వామి దేవస్థానంలో గుంటూరు జిల్లా న్యాయమూర్తి గిరిధర్ స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారుమహాశివరాత్రి సందర్భంగా ఆయన స్వామివారికి ప్రత్యేక పూజలు నిమిత్తం వచ్చిన సందర్భంగా ఆలయ అధికారులతో పాటు పూజారులు గిరిధర్ కు ఘన స్వాగతం పలికారు. ప్రత్యేక పూజల అనంతరం తీర్థ ప్రసాదాలు ఆలయ అధికారులు ఆయనకి అందించారు.

## టి.కె విశ్వేశ్వరరెడ్డి సేవలు అభినందనీయం: ఎం.పి.మార్గాని



రాజమండ్రి (సిటీ) ప్రజాపాలన ప్రతినిధి: మంగళవారం మహాశివరాత్రి పర్వదినం సందర్భంగా ఉదయం వైయస్ఆర్సిపి సీనియర్ నాయకులు టి.కే. విశ్వేశ్వర్ రెడ్డి ఆధ్వర్యంలో రాజమండ్రి, సీతంపేట వాటర్ ట్యాంకులు ఎదురుగా, ఆంజనేయస్వామి గుడి పక్కన గల కీర్తిశేషులు తేతలి కనికి రెడ్డి బస్సు షెల్టర్ లో పులిహోర పొట్లాలు, మంచినీళ్ల ప్యాకెట్లు వితరణ కార్యక్రమం జరిగినది. ముఖ్యఅతిథిగా రాజమండ్రి పార్లమెంట్ సభ్యులు మార్గాని భరత్ రామ్ పాల్గొని పులిహోర పొట్లాలు, మంచినీళ్లు ప్యాకెట్లు పంచి పెట్టి మాట్లాడుతూ మహాశివరాత్రి సందర్భంగా రాజమండ్రి లోని ప్రతి పౌరుడు అత్యధికంగా సేవా కార్యక్రమాల్లో పాల్గొని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన భక్తులకు సహాయ పడుతున్నారని అన్నారు.ఈ పంచి పెట్టే కార్యక్రమాన్ని బట్టి చూస్తే రాజమండ్రి లోని ప్రజలకు ఆధ్యాత్మిక చింతనతో పాటు, సేవా భావం కూడా ఎక్కువగా ఉన్నాయని అర్థం అవుతుందని అన్నారు.వైయస్ఆర్సిపి సీనియర్ నాయకులు టీ.కే. విశ్వేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ తన తండ్రి పేరు మీద నిర్మించిన తేతలి కనికి రెడ్డి బస్ షెల్టర్ నందు ప్రతి సంవత్సరం శివరాత్రి రోజున సేవా కార్యక్రమాలు చేస్తూ ఉంటాం అని, ఇది దేవుడు నాకు ఇచ్చిన ప్రజలకు సేవ చేసుకునే అవకాశంగా భావిస్తూ ఉంటానని అని అన్నారు.ఈ కార్యక్రమంలో పేపర్ మిల్లు ఆఫీసర్స్ అసోసియేషన్ ప్రెసిడెంట్ భాస్కర్ రావు , ఎక్స్ సెక్రటరీ శర్మ , డాక్టర్. రాజశేఖర్, వైయస్సార్ సిపి అర్బన్ కార్యదర్శి సోడదాసి సుందర్ సింగ్, వైయస్సార్ సిపి నాయకులు మరియు కార్యకర్తలు, వెంకట్, లోవరాజు, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## త్రికోటేశ్వర స్వామికి పట్టు వస్త్రాలు సమర్పించిన శాసనసభ్యులు డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి, ఎంపీ శ్రీ లావు కృష్ణ దేవరాయలు



నరసరావుపేట. ప్రజాపాలన: లిమహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకుని పల్నాడుకుకు మణిహారమైన శ్రీ త్రికోటేశ్వర స్వామికి గౌరవ శాసనసభ్యులు డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి పట్టు వస్త్రాలు సమర్పించారు. సతీసమేతంగా స్వామివారి సన్నిధికి విచ్చేసిన ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి కి ఆలయ ఈవో, పండితులు మేళతాళాలతో స్వాగతం పలికారు. ముందుగా ఆనందవల్లి దేవస్థానానికి వెళ్లి అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం పార్లమెంట్ సభ్యులు లావు కృష్ణదేవరాయల కుటుంబ సభ్యులతో కలిసి శ్రీ త్రికోటేశ్వర స్వామికి పట్టు వస్త్రాలు సమర్పించారు. ఈ సందర్భంగా స్వామి వారికి ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం ఉచిత లడ్డూ ప్రసాదం కేంద్రాన్ని విజ్ఞాన్ విద్యా సంస్థల అధిపతి లావు రత్తయ్యతో కలిసి ఎంపీ లావు కృష్ణ దేవరాయలు , ఎమ్మెల్యే డా గోపిరెడ్డి శ్రీనివాస





రెడ్డి ప్రారంభించారు.అనంతరం మీడియాతో మాట్లాడుతూ.. భక్తులు అందరూ స్వామి వారికి చాలా త్వరగా దర్శించుకుంటున్నారు అని తెలిపారు. ఇంత పెద్ద ఎత్తున తిరునాళ్ళకు ప్రజలు తరలి వస్తున్నప్పుడు చిన్న చిన్న ఇబ్బందులు సహజం అన్నారు. వాటిని కూడా సరిచేసుకుంటూ ముందుకు సాగుతున్న మని అన్నారు. అక్కడ రంగులు వేయలేదు.. ఇక్కడ చెత్త తీయలేదు అని ఆరోపించడం భావ్యం కాదన్నారు. గతంలో ఎన్నడూ లేని విధంగా ఏర్పాట్లు చేశామని. ఎప్పటి వరకు ట్రాఫిక్ జామ్ అనే మాట లేదు అన్నారు. వీఐపీ లు అందరూ కూడా బస్సుల్లో పైకి వస్తే చాలా వరకు సామాన్యులకు ఇబ్బంది లేకుండా చేసిన వాళ్ళం అవుతాం అన్నారు. టిడిపి వాళ్ళు కూడా ఆరోపణలు చేయడం ఆపివేసి.. డ్యూటీలో ఉన్న సిబ్బందికి సహకరిస్తూ భక్తులకు సహకారం అందించాలి అని సూచించారు.

## పలు అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టిన ఎంపీ బాలశౌరి ఎమ్మెల్యే వంశీ




గన్నవరం,ప్రజాపాలన ప్రతినిధి మార్చి 01: గన్నవరం వెంకటేశ్వర థియేటర్ నుంచి ఉంగుటూరు మండలం పుట్టగుంట రోడ్డుకు పది కోట్ల వ్యయంతో నిర్మించే రోడ్డుకు శంకుస్థాపన కార్యక్రమం జరిగింది అలాగే గన్నవరం మండలం పురుషోత్తపట్నం పేదలందరికీ ఇళ్ల పథకంలో భాగంగా సాధనాల దిబ్బ లేఅవుట్ ను అభివృద్ధి చేయడానికి శంకుస్థాపన చేయడం జరిగింది



అలాగే గన్నవరం లో మార్కెట్ యార్డ్ లో పదివేల మెట్రిక్ టన్ పట్టే దాన్యం విధంగా నూతనంగా గిడ్డంగి శంకుస్థాపన జరిగింది ఈ పలు అభివృద్ధి కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా బందరు ఎంపీ వల్లభనేని బాలశౌరి గన్నవరం శాసనసభ్యులు వల్లభనేని వంశీ మోహన్ గిడ్డంగుల చైర్మెన్ కరీముల్లా వైయస్సార్ సిపి ప్రధాన కార్యదర్శి తోట వెంకయ్య మరియు మండల ఎంపీపీ అనగాని రవి మరియు మండల సర్పంచులు జడ్పీటీసీలు ఎంపీటీసీలు వై ఎస్ ఆర్ సి పి పార్టీ శ్రేణులు కార్యకర్తలు రైతులు తదితరులు పాల్గొన్నారు.

## యడ్లపాటి మృతి తీరని లోటు



పిట్టలవానిపాలెం – ప్రజాపాలన : రాజకీయ కురువృద్దులు, మాజీ మంత్రి, మాజీ రాజ్యసభ సభ్యులు యడ్లపాటి వెంకట్రావు మృతి తీరని లోటని బాపట్ల టిడిపి పార్లమెంట్ అధ్యక్షుడు ఎండీ ఖాసీం, టీడీపీ నాయకుడు మదర్ భాష, వైసీపీ నాయకుడు మునీర్ విచారం వ్యక్తం చేశారు.మంగళవారం అయన పార్థివ దేహానికి నివాళులర్పించారు.సుదీర్ఘ రాజకీయ ప్రస్థానం కలిగిన యడ్లపాటి రాజకీయ జీవితం ఎంతో ఆదర్శ ప్రాయంగా సాగిందన్నారు. రాష్ట్ర మంత్రిగా, జడ్పి చైర్మన్ గా, రాజ్యసభ సభ్యునిగా పని చేసిన యడ్లపాటి తాను చేపట్టిన పదవులకు వన్నెతెచ్చారని అన్నారు.యడ్లపాటి జీవితం ప్రతి తరానికి స్ఫూర్తి దాయకంగా నిలుస్తుందని వారు అభిప్రాయ పడ్డారు.రాజకీయాల్లో అరుదైన వ్యక్తిగా యడ్లపాటి ఎప్పటికీ చిర స్థాయిలో గుర్తుండిపోతారని అన్నారు.ఈ సందర్భంగా యడ్లపాటి కుంటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.అయన పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని కోరుకుంటూ ప్రార్థించారు.

## జిల్లాకేంద్రం కొరకు కొనసాగుతున్న దీక్షలు




నరసాపురం, మార్చి1 (ప్రజాపాలన ప్రతినిధి) : నరసాపురంను జిల్లా కేంద్రంగా ప్రకటించాలని డిమాండ్ చేస్తూ అఖిలపక్ష జేఏసీ ఆధ్వర్యంలో స్థానిక అంబేద్కర్ సెంటర్లో నిర్వహిస్తున్న దీక్షా శిబిరంలో 29వ రోజు మంగళవారం మండలంలోని లిఖితపూడి గ్రామానికి చెందిన లంకలపల్లి నాగేశ్వరరావు, యాదంరెడ్డి సాయిబాబు, రావూరి వెంకన్న, డి. ముత్యాలరావు, పట్టణంలోని ఒకటో వార్డు శ్రీహరిపేటకు చెందిన బోరా చిన్నాయమ్మ, రావూరి రామకృష్ణ, ఇంజేటి శాంతారత్నం, వి.లక్ష్మి, మీసాల లక్ష్మి, అడబాల ఆదినారాయణ, మీసాల మహాలక్ష్మి తదితరులు రిలే నిరాహారదీక్షలో పాల్గొన్నారు. ఈ దీక్షకు సంఘీభావంగా అఖిలపక్ష జేఏసీ నేతలు నెక్కంటి సుబ్బారావు, పొత్తూరి రామరాజు, కోటిపల్లి సురేష్, అరేటి మృత్యుంజయరావు, కోటిపల్లి గోపాలం, పోలిశెట్టి సాంబ, సంకు భాస్కరనాయుడు, తాడివాడ రమేష్, భోగిరెడ్డి ముత్యం, పోలిశెట్టి సూరిబాబు తదితరులు పాల్గొని తమ మద్దతు ప్రకటించారు. ఈ సందర్భంగా పలువురు జేఏసీ నేతలు మాట్లాడుతూ నరసాపురంను జిల్లా కేంద్రంగా ప్రకటించాలని కోరుతూ నియోజకవర్గంలోని అన్ని వర్గాల ప్రజలు, ప్రజా సంఘాలు, విద్యా, వైద్య, వ్యాపార, వాణిజ్య సంస్థలు గత నెల రోజులుగా స్వచ్ఛందంగా ముందుకు వచ్చి తమ నిరసనను వ్యక్తం చేస్తున్నారని ఈ ప్రాంత ప్రజల మనోభావాల మేరకు ప్రభుత్వం జిల్లా కేంద్రంపై పునరాలోచన చేసి తక్షణమే నరసాపురంను జిల్లా కేంద్రంగా ప్రకటించాలని డిమాండ్ చేశారు. ఈ ఉద్యమాన్ని మరింత ఉధృతం చేసే దిశగా ప్రణాళికను సిద్ధం చేశామని రెండవ తేదీ బుధవారం అఖిలపక్షం ఆధ్వర్యంలో పట్టణంలో సుమారు 20 వేల మందితో భారీ నిరసన ర్యాలీని నిర్వహిస్తున్నామని ఈ కార్యక్రమంలో ప్రతి ఒక్కరూ పాల్గొని విజయవంతం చేయాలని సందర్భంగా పిలుపునిచ్చారు.

## స్వామివారిని దర్శించుకున్న మాజీ ఎమ్మెల్యే బండారు



నరసాపురం, మార్చి 1 (ప్రజాపాలన ప్రతినిధి) : మహా శివరాత్రి పండుగ సందర్భంగా మంగళవారం మాజీ శాసనసభ్యులు బండారు మాధవనాయుడు నరసాపురం మండలం లక్ష్మణేశ్వరం గ్రామంలోని శ్రీ దుర్గ లక్ష్మణేశ్వర స్వామి వారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించి స్వామివారి తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. ఆలయ కమిటీ సభ్యులు మాధవ నాయుడుకు ఆలయ మర్యాదలతో స్వాగతం పలికారు. అర్చకులు శాలువా కప్పి ఆయనకు ఆశీర్వచనాలు అందజేశారు. అనంతరం ఆలయం వద్ద పార్టీ నేతలు చాగంటి శ్రీనివాస్, పరసా మురళి, పులపర్తి శ్రీనులు ఏర్పాటు చేసిన అన్నదాన, పులిహోర, మజ్జిగ పంపిణీ కార్యక్రమంలో మాధవనాయుడు పాల్గొన్నారు. ముందుగా పట్టణంలోని పీచుపాలెంలో పెమ్మాడి మురళి తండ్రి జ్ఞాపకార్థం మహాశివరాత్రి సందర్భంగా ఏర్పాటు చేసిన అన్నసమారాధన కార్యక్రమంలో బండారు మాధవ నాయుడు పాల్గొన్నారు.

## శివనామస్మరణతో మార్మోగిన శైవ క్షేత్రములు



కాంంవ్రాడి.. మార్చి01...ప్రజాపాలన... ప్రతినిధి : మండలంలోని మహాశివరాత్రి సందర్భంగా పలు ఆలయాల్లో శివనామస్మరణతో మార్మోగిన శైవ క్షేత్రములు ఆదినారాయణ కాలనీలో కార్య శివుని దేవాలయం ఒప్పిచర్ల ధన మల్లయ్య స్వామి దేవాలయం చింతపల్లి దొడ్డ మల్లేశ్వర స్వామి దేవాలయం లో ఉదయం నుంచి అర్చకులతో ప్రత్యేక పూజా కార్యక్రమాలు హెూమాలు అభిషేకములు రుద్రాభిషేకములు నిర్వహించారు అనంతరం భారీ అన్నదాన కార్యక్రమం నిర్వహించారు ఈ సందర్భంగా భక్తులు మాట్లాడుతూ మహా శివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని ఉదయాన్నే పుణ్య స్థానాలతో దేవాలయంలో అభిషేకములు హెూమాలు నిర్వహించామని ఓం నమ శివాయ అంటూ శివనామస్మరణతో ముందుకు సాగారు దేవాలయాల వద్ద అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీసు వారు బందోబస్తు నిర్వహించారు ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## కరెంటు వైర్ సర్క్యూట్ ఇండ్లు దగ్ధం...



బీరుపూర్, మార్చి 01 (ప్రజాపాలన ప్రతినిధి): బీరుపూర్ మండల్ కండ్లపల్లి గ్రామంలో ఎస్టీ కాలనీ నాయకపు గూడెంలో కరెంటు పోల్ నుండి మీటర్ కు వెళ్లే సర్వీస్ వైర్ జాయింట్ అయి ఎదుల వెంకటి మరియు ఎదుల నర్సయ్య వారి ఇండ్లు కాలిపోయి దగ్ధం అయ్యాయి. సుమారు 6 లక్షల రూపాయల ఆస్తి నష్టం జరిగిందని బాధితులు వాపోతున్నారు.

## మరిన్ని రైళ్ళను బెల్లంపల్లిలో నిలపాలి

**బెల్లంపల్లి మర్చంట్స్ అసోసియేషన్ ప్రతినిధి కొలిపాక శ్రీనివాస్**



బెల్లంపల్లి మార్చి 1 ప్రజా పాలన ప్రతినిధి: కరోనా కారణంగా రద్దు చేసిన రైళ్లను యధావిధిగా నడిపిస్తూ, మరిన్ని కొత్త రైళ్లను బెల్లంపల్లిలో నిలపాలని బెల్లంపల్లి మర్చంట్స్ అసోసియేషన్ ప్రతినిధి కొలిపాక శ్రీనివాస్, రైల్వే జనరల్ మేనేజర్ కు, పెద్దపల్లి పార్లమెంట్ సభ్యులు వెంకటేష్ నేతకు పంపిన విజ్ఞాపన పత్రములో విజ్ఞప్తి చేశారు. సోమవారం స్థానిక విలేకరులతో మాట్లాడుతూ, కరోనా కారణంగా రద్దు చేసిన పలు ప్యాసింజరు, ఎక్స్ప్రెస్ రైళ్లను, యదావిధిగా నడిపించాలని, గతంలో లాగా సంపర్క్ క్రాంతి, గ్రాండ్ ట్రంక్, ఎక్స్ప్రెస్ రైళ్ల ను, అప్పు, డౌన్ లలో ఆపాలని, నవజీవన్ ఎక్స్ప్రెస్ ను కొత్తగా హాల్టింగ్ ఇవ్వాలని విజ్ఞప్తి చేసినట్టుగా తెలిపారు. దీనికి స్పందించిన ఎంపీ వెంకటేష్ నేత త్వరలోనే రైల్వే అధికారులతో మాట్లాడి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తా అని హామీ ఇచ్చినట్లు ఆయన తెలిపారు.

# శివరాత్రి పర్వదినం కావడంతో శివాలయంలో భక్తుల సందడి







మధిర మార్చి 1 ప్రజా పాలన ప్రతినిధి : మధిర మున్సిపాలిటీ పరిధిలో రెండవ కాశీగా పిలవబడుతూ ఉన్న మృత్యుంజయ స్వామి దేవాలయంలో మంగళ వారం నాడు వైరా నది లో తెల్లవారుజాము నుంచి స్నానాల రేవు నుంచి భక్తులు భారీగా తరలి వచ్చి స్వామి దర్శనం చేసుకున్నారు పోటెత్తారు ఈ సందర్భంగా ఆలయ కమిటీ మాట్లాడుతూ వచ్చిన భక్తులకు కు ఎటువంటి ఇబ్బందులు లేకుండా తగు చర్యలు తీసుకున్న శివాలయం చైర్మన్ మరియు కమిటీ సభ్యులుభక్తుల తాకిడి పెరగడంతో ఎటువంటి ఆటంకాలు లేకుండా వాలంటీర్ల సహాయం తీసుకొని భక్తులను క్యూ లైన్ లో పంపించి దర్శనం చేయిస్తున్నారు శివుడి దర్శనం కోసం భక్తులు తండోపతండాలుగా వచ్చి క్యూ లైన్ లో ఉన్న భక్తులుమధిర సి ఐ ఓ మురళి మరియు టౌన్.ఎస్ ఐ సతీష్ కుమార్ వారి ఆధ్వర్యంలో శాంతిభద్రతల కోసం ప్రత్యేక నహారా ఏర్పాటు చేసి పర్యవేక్షిస్తున్నారు ఆలయ కమిటీ తెలిపింది అదే కాకుండా ఆంధ్ర తెలంగాణ సరిహద్దు ప్రాంతం కాబట్టి మొదటి రోజు నుంచి రెండో రోజు అతిధి భక్తులతో జాతర పెరుగుతుందని దాన్ని దృష్టిలో పెట్టుకుని పలు జాగ్రత్తలు తీసుకుంటూ ఉన్నామని తెలిపారు ఈ మహాశివరాత్రి సందర్భంగా అనేక సాంస్కృతిక కార్యక్రమాలు జరుగుతాయని అదేవిధంగా జాతరలో భాగంగా పండుగ వాతావరణం లాగా ఉంటుందని మధిర జాతర అంటే ఈ రెండు మూడు జిల్లాల్లో పెద్దసంఖ్య లో భక్తులుజాతర గా వస్తారని తెలిపారు ఈ జాతరలో అనేక రకాల భక్తుల కొరకు జెయింట్ వీల్ అనేక రకాల పిల్లలు సంబంధించినఆటలు ఉన్నాయి తెలిపారు ఈ కార్యక్రమం మహాశివరాత్రి జాతర ఈరోజు నుంచి నాలుగో తారీఖు వరకు జరుగుతుందని తెలిపారు ఈరోజు మహాశివరాత్రి సందర్భంగా పలువురు ప్రముఖులు శివుని దర్శనం చేసుకున్నారు చేసుకున్నవారు జడ్పీ చైర్మన్ లింగాల కమల్ రాజు టిఆర్ఎస్ నాయకులు అదేవిధంగా కాంగ్రెస్ నాయకులు ప్రతిపక్ష నాయకుడు మల్లు భట్టి విక్రమార్క భార్య మల్లునందిని శివుడు దర్శనం చేసుకొని వీరు మాట్లాడుతూ మహాశివరాత్రి సందర్భంగా అందరూ రైతులు అందరూ ఆరోగ్యంతో ఉండాలని అని ఈ మహా శివరాత్రి సందర్భంగా అందరూ బాగుండాలని ఆ శివుని కోరుకుంటూ తెలిపారు ఈ మహాశివరాత్రి సందర్భంగా పలు సేవా కార్యక్రమాల్లో భాగంగా వినాయకుడి గుడి దగ్గర అన్నదాన కార్యక్రమం నిర్వహించారు ఈ కార్యక్రమంలో ప్రారంభం టౌన్ ఎస్ఐ సతీష్ కుమార్ చేతుల మీదుగా అన్నదాన కార్యక్రమం ప్రారంభించారు అనంతరం ఈ సందర్భంగా టౌన్ ఎస్ఐ మాట్లాడుతూ ఈ శివరాత్రి పర్వదినాన ఈ అన్నదాన కార్యక్రమం చేయటం పలువురు అభినందించారు ఈ కార్యక్రమంలో అన్ని రాజకీయ పార్టీ ప్రముఖులు అధికారులు ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

# భక్తులకు అల్పాహారం పంపిణీ



మంచిర్యాల టౌన్,మార్చి01, ప్రజాపాలన: మాజీ ఎమ్మెల్సీ,ఏఐసీసీ సభ్యులు ప్రేమ్ సాగర్ రావు జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షురాలు సురేఖ ఆధ్వర్యంలో మహాశివరాత్రి పర్వదినం సోమవారం భక్తులకు అల్పాహారం పంపిణీ కార్యక్రమం ఏర్పాటు చేశారు. మహాశివరాత్రి పర్వదినం సందర్భంగా భక్తులు పవిత్ర గోదావరి నదిలో పుణ్యస్నానాలు ఆచరించడానికి సుదూర ప్రాంతాల నుంచి వచ్చేవారి ఆకలిని తీర్చేందుకు మంచిర్యాల , ముల్కల్ల, నస్పూర్ మున్సిపాలిటీ పరిధిలోని గోదావరి నది తీరాన అల్పాహారమును కొక్కిరాల రఘుపతిరావు చారిటబుల్ ట్రస్టు ఆధ్వర్యంలో ఏర్పాటు చేశారు. ఉప్మా , సిరా, చల్ల, వాటర్ ప్యాకెట్ లను భక్తులకు ఉచితంగా అందజేశారు. ఈ సందర్భంగా ప్రేమ్సాగర్ రావు సురేఖ గోదావరి నదీ తీర ప్రాంతాల లో పర్యటించారు. భక్తులను కలిసి వారికి మహాశివరాత్రి పర్వదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ప్రేమ్ సాగర్ రావు సురేఖ మాట్లాడుతూ మంచిర్యాల నుంచి కాకుండా సుదూర ప్రాంతాల నుంచి వచ్చే భక్తుల ఆకలి తీర్చాలని ఉద్దేశంతో అల్పాహారం ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో పలువురు నాయకులు కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## మహాశివరాత్రి సందర్భంగా భారీగా దాతల సహకారంతో మహా అన్నదానం



మధిర మార్చి ఒకటి ప్రజాపాలన ప్రతినిధి మధిర మున్సిపాలిటీ పరిధిలో మహాశివరాత్రి సందర్భంగా మెయినరోడ్ లో వినాయకుడి గుడి ముందుగా అర్చకులు పూజలు చేసి తీర్థప్రసాదాలు అందించిఅందరికీ మహా శివరాత్రి శుభాకాంక్షలు తెలుపుతూ మెయిన్ రోడ్ లో గల దాతల సహకారంతో భారీ అన్నదానం కార్యక్రమం నిర్వహిస్తున్న దాతలు తెలిపారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మహాశివరాత్రి పర్వదినం సందర్భంగా దాతల సహకారంతో మెయిన్ రోడ్ లో వినాయక గుడి దగ్గర మహా అన్నదానం నిర్వహించడం జరిగిందితెలిపారు అన్నం పరబ్రహ్మ స్వరూపం అని శివరాత్రి రోజు అన్నదానం కార్యక్రమం దాతల సహకారంతో అన్నదానం చేయడం వల్ల ఆ పరమ శివుడు దీవెనలు ఉండాలని దాతలు తెలిపారు ఈ కార్యక్రమంలో కపిలవాయి జగన్ మోహన్ , ఇరుకుళ్ళ బాలకోటేశ్వరరావు , డోకూపర్తి సత్యంబాబు , రమ్య నారాయణ , భద్రం , జగదీష్ , వంగూరి గోపి , రంగిశెట్టి శ్రీను , ల్యాబ్ శ్రీనుమొదలైన వారు సేవా కార్యక్రమం భక్తులకు ప్రజలకు కులో పాల్గొని దిగ్విజయం చేసినందుకు కుదాతలకు అభినందనలు శుభాకాంక్షలు తెలుపుతున్నారు. పాల్గొన్నారు.

### మహాశివరాత్రి పర్వదినాన్న శివాలయం లో ప్రత్యేక పూజలు నిర్వహించిన ఎమ్మెల్యే డా. సంజయ్ రాధిక దంపతులు, జిల్లా జడ్పీ చైర్ పర్సన్ దావ వసంత సురేష్ దంపతులు



జగిత్యాల, మార్చి 01(ప్రజాపాలన ప్రతినిధి): మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని మంగళవారం మేడిపల్లి మండలం తొంబర్రావు పేట గ్రామంలోని శివాలయం, పట్టణంలో ని శ్రీ గుట్టు రాజేశ్వర స్వామి మరియు జగిత్యాల పట్టణంలో అభయాంజనేయ స్వామి దేవాలయం లో ఎమ్మెల్యే డా. సంజయ్ కుమార్ రాధిక దంపతులు మరియు జిల్లా జడ్పీ చైర్ పర్సన్ దావ వసంత, సురేష్ దంపతులు ప్రత్యేక పూజలు నిర్వహించినారు.

## సమతా ఫౌండేషన్ ఆధ్వర్యంలో దుర్గవ్వకు ఆత్మీయ సన్మానం



మంచిర్యాల టౌన్,మార్చి01,ప్రజాపాలన: మంచిర్యాల జిల్లా కొటపల్లి మండలం రొయ్యలపల్లికి చెందిన నిరుపేద జానపద కళాకారిణి కుమ్మరి దుర్గవ్వను సమతా సైనిక దళ్ రాష్ట్ర నాయకులు, సమతా ఫౌండేషన్ నిర్వాహకులు మార్షల్ దుర్గం నగేష్ తమ ఫౌండేషన్ సభ్యులతో కల్సి మంగళవారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా దుర్గవ్వకు శాలువతో సత్కరించి ఘనంగా సన్మానించారు. అనంతరం ప్రమీల-నగేష్ మాట్లాడుతూ మారుమూల ప్రాంతం నుండి నిరుపేద దుర్గవ్వ తన ప్రతిభతో భీమ్లానాయక్ సినిమాలో పాడే స్థాయికి చేరడం యావత్ నేతకాని సమాజం గర్వించదగ్గ విషయమన్నారు. ఈ అరుదైన అవకాశం కల్పించిన సినీ హీరో పవన్ కళ్యాన్ కు, సంగీత దర్శకుడు థమన్ కు ప్రత్యేక ధన్యవాదములు తెలిపారు. భవిష్యత్తులో దుర్గవ్వ సమాజానికి ఉపయోగపడే పాటలను పాడాలని, మరిన్ని అవకాశాలు పొంది అత్యున్నత స్థానంలో ఉండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు పాగే భూమయ్య,సభ్యులు చందనగిరి ప్రమీల, కుమ్మరి యువరాజ్, రొయ్యలపల్లి సర్పంచ్ ఓంకారి రజిత- వెంకటేష్, జిమ్మిడి గోపాల్, గోమాస మురళీకృష్ణ, సోదారి నారాయణ, గోమాస రాజబాబు, ఓంకారి సౌందర్య, ఇస్తారి, లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# బిజెపి ఆధ్వర్యంలో మజ్జిగ పంపిణీ



మంచిర్యాల టౌన్,మార్చి01,ప్రజాపాలన: మహా శివరాత్రి పర్వదినం సందర్భంగా మంచిర్యాల పట్టణం గోదావరీ రోడ్ లో గోదావరి పుణ్య స్నానాలకు వచ్చిన భక్తుల సౌకర్యం కోసం బిజెపి నాయకులు ఏర్పాటు చేసిన మజ్జిగ పంపిణీ కార్యక్రమంలో బిజెపి జిల్లా అధ్యక్షులు రఘునాథ్ పాల్గొని మజ్జిగ పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు వంగపల్లి వెంకటేశ్వర్ రావు, తుల ఆంజనేయులు, పానుగంటి మధు, బియ్యాల సతీష్ రావు, రంగ శ్రీశైలం, జోగుల శ్రీదేవి, పట్టి వెంకట కృష్ణ, ముదాం మల్లేష్, పూదరి రమేష్, కుదురుపాక గంగన్న, ఆకుల సంతోష్, బోయిని దేవేందర్, బల్ల రమేష్, నాగుల రాజన్న, గట్ల దయాకర్, చిప్పరి రాజమల్లయ్య, సాతిని రాజు, పల్లి రాకేష్ మరియు తదితరులు పాల్గొన్నారు.

## మధిర శివాలయంలో శివరాత్రి సందర్భంగా పూజలు నిర్వహించిన జడ్పీ చైర్మన్ లింగాల కమల్ రాజు దంపతులు



మధిర మార్చి ఒకటి ప్రజాపాలన ప్రతినిధి మధిర మున్సిపాలిటీ పరిధిలో మహాశివరాత్రి సందర్భంగా శివాలయానికి ముఖ్యఅతిథి జడ్పీ చైర్మన్ లింగాల కమల్ రాజుప్రజలందరికీ శివరాత్రి శుభాకాంక్షలు తెలిపిన జడ్పీ చైర్మన్ లింగాల కమల్ రాజుమధిర శివాలయం వద్ద భక్తుల కోసం చేసిన ఏర్పాట్లు పరిశీలనమహా శివరాత్రి సందర్భంగా మధిర పట్టణంలోని శివాలయం లో జడ్పీ చైర్మన్ లింగాల కమల్ రాజు దంపతులు పూజలు నిర్వహించారు. ముందుగా ఆలయ కమిటీ చైర్మన్ ,అర్చకులు, అధికారులు పూర్ణకుంభంతో జడ్పీ చైర్మన్ లింగాల కమల్ రాజు కి స్వాగతం పలికారు..అనంతరం కుటుంబ సభ్యులు, ప్రజాప్రతినిధులు, నాయకులతో కలసి శివ లింగం వద్ద పూజలు నిర్వహించారు అలానే శివాలయం వద్ద భక్తులకు చేసిన ఏర్పాట్లను ఆయన పరిశీలించి భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అన్ని జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పలువురు ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు పాల్గొన్నారు మహాశివరాత్రి సందర్భంగా ఆలయ కమిటీ రెండు మూడు తారీకుల్లో ఎడ్ల పందాల్ను నిర్వహిస్తున్నట్లు వారు తెలిపార్ను ఈ కార్యక్రమంలో మార్కెట్ యాడ్ చైర్మన్ నాగేశ్వరావు టౌన్ అధ్యక్షులు కనుమూరి వెంకటేశ్వరావు సొసైటీ అధ్యక్షులుభ క్కీ కృష్ణ ప్రసాద్ టిఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

## దుబ్బరాజేశ్వర స్వామిని దర్శనం చేసుకున్న ఎమ్మెల్యే సంజయ్ దంపతులు, ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి



సారంగాపూర్, మార్చి 01 (ప్రజాపాలన ప్రతినిధి): సారంగాపూర్ మండల్ పెంబట్ల శ్రీ దుబ్బరాజేశ్వర స్వామి జాతరలో భాగంగా మహాశివరాత్రి రోజున స్థానిక ఎమ్మెల్యే డా: సంజయ్ కుమార్ రాధికా దంపతులు మరియు ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి దర్శనం చేసుకున్నారు. అర్చకులు ఆలయ అధికారులు వారికి స్వాగతం పలికి ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థ ప్రసాదాలు అందజేశారు. అనంతరం దుబ్బరాజేశ్వర స్వామి చిత్రపటాల మెమోంటోను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ కోలా జమునశ్రీనివాస్ జడ్పీటీసీ మేడిపల్లి మనోహర్ రెడ్డి వైస్ ఎంపీపీ సోల్లు సురేందర్ ఈవో కాంతారెడ్డి వ్యవస్థాపక ధర్మకర్త పోరండ్ల శంకరయ్య సర్పంచులు బొడ్డుపల్లి రాజన్న ఆకుల జమున గుర్రాల రాజేందర్ రెడ్డి రాంచందర్ రెడ్డి సర్పంచులు ఎంపీటీసీలు నాయకులు ధర్మకర్తలు పాల్గొన్నారు.

## మాటూరు గ్రామంలో మహా శివరాత్రి సందర్భంగా మహా అన్నదానం



మధిర మార్చి 01 ప్రజా పాలన ప్రతినిధి : మహాశివరాత్రిని పురస్కరించుకుని మాటూరు గ్రామంలో మంగళవారం నాడు మహాశివరాత్రి సందర్భంగా ఉదయం నుంచి శివాలయంలో అభిషేకాలు పూజలు నిర్వహించారు ఈ కార్యక్రమంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారి తీర్థ ప్రసాదాలు అందించారు అనంతరం శివాలయం వద్ద భారీఅన్నదాన కార్యక్రమం నిర్వహించారు మండలం పరిధిలోమాటూరు గ్రామంలో గ్రామ సర్పంచ్ మేడిశెట్టి లీలావతిఆధ్వర్యంలో మహా అన్నదానం కార్యక్రమం ప్రారంభిస్తున్న అనంతరం ఈ సందర్భంగా సర్పంచ్ లీలావతి మాట్లాడుతూ శివరాత్రి సందర్భంగా గ్రామ ప్రజలకు భక్తులకు అన్నదాన కార్యక్రమం చేయటం శివరాత్రి సందర్భంగా శివుడు దీవెనలు ఉండాలని ఆమె తెలిపారు ఈ కార్యక్రమంలో సర్పంచ్ లీలావతి, నాగేశ్వరావు ఎంపీటీసీ అడపాల వెంకటేశ్వరరావు. ఈ కార్యక్రమానికి ప్రత్యేక అతిథిగా రాష్ట్ర విత్తనాభివృద్ధి సంస్థ చైర్మన్ కొండబాల కోటేశ్వరరావు విచ్చేశారు భక్తులు ప్రజా ప్రతినిధులు అర్చకులుపాల్గొన్నారు

## జాతీయ సేవా రత్న అవార్డు మధిర సేవా సమితి వారికి పలువురు అభినందనలు

మధిర మార్చి ఒకటి ప్రజాపాలన ప్రతినిధీ మధిర మున్సిపాలిటీ పరిధిలో మంగళవారంం నాడుమధిర సేవ సమితి వారికి హైదరాబారి జాతీయ సేవ రత్న అవార్డు మధిర సేవా సమితి వారికి పలువురు అభినందనలు ఇస్తూ వారు చేసే కార్యక్రమాలు సేవ్వా కార్యక్రమం పలువురికి ఆదర్శం అని వారు తెలిపారుమధిర సేవా సమితి చేస్తున్న సేవా కార్యక్ర మాలకు విశ్వ ధరణి - హైదరాబాద్ వారిచే జాతీయ సేవ రత్న అవార్డు ప్రధానంవిశ్వ ధరణి ఫౌండేషన్" పంచమ వార్షికోత్సవాల సందర్భంగా హైదరాబాద్ గిన్నిస్ వరల్డ్ రికార్డ్స్ గ్రహీత శ్రీ శాంతి కృష్ణ సేవ సహకారంతో జాతీయ సంస్కృతి, సాంస్కృతిక సంబరాలలో నిరుపేదలకు సహాయ సహకారాలు అందిస్తున్న మధిర సేవా సమితి అధ్యక్షులు పల్లపోతు ప్రసాదరావు, ఉపాధ్యక్షులు కోమటిడి శ్రీనివాసరావు ను" జాతీయ సేవా రత్న అవార్డు తో" సోమవారం %దీవీ% బిర్లా సైన్స్ సెంటర్ హైదరాబాద్ నందు సినీ నటుడు సుమన్, సినీనటి రాగిణి, వర్ధమాన సినీ నటుడు కిరణ్, అనితా రెడ్డి, దైవజ్ఞ శర్మ ప్రముఖులచేతసత్కరించనైనదిమధిర సేవా సమితి వారి సేవలో ముందు ముందు ఎన్నో అవార్డులు రావాలని ఇది ఎన్నో సేవ్వా కార్యక్రమాలు ముందుకెళ్లాలని పలువురు తెలిపారు.

# నేషనల్ హ్యూమన్ రైట్స్


**మంచిర్యాల జిల్లా ఉపాధ్యక్షులుగా తిప్ప తిలక్ నియామకం**



బెల్లంపల్లి మార్చి 1 ప్రజా పాలన ప్రతినిధి: నేషనల్ హ్యూమన్ రైట్స్, సోషల్ జస్టిస్, సోషల్ సర్వీస్, ఫర్ చేంజ్ ఆఫ్ ఇండియా, జిల్లా ఉపాధ్యక్షుడిగా తిప్ప తిలక్ ను నియమించినట్లు సంస్థ వ్యవస్థాపక అధ్యక్షుడు మంగళంపల్లి హుస్సేన్ తెలిపారు. సోమవారం నాడు మహబూబాబాద్ జిల్లాలోని పరిపాలన కార్యాలయంలో జరిగిన సమావేశంలో మంచిర్యాల జిల్లా ఉపాధ్యక్షునిగా తిప్ప తిలక్ ను నియమిస్తూ నియామక పత్రాన్ని అందించారు. ఈ సందర్భంగా మంగళంపల్లి హుస్సేన్ మాట్లాడుతూ జిల్లాలో అన్ని కమిటీలు పూర్తిచేసి ప్రజలకు, విద్యార్థులకు, అధికారులకు, నిత్యం అందుబాటులో ఉండాలని , వారికి అవగాహన సదస్సు లు ఏర్పాటు చేస్తూ చైతన్యవంతులను చేయాలని కోరారు, అనంతరం తిప్ప తిలక్ మాట్లాడుతూ నాపై నమ్మకం వుంచి మంచిర్యాల జిల్లా ఉపాధ్యక్షుడు గా నియమించినందుకు సంస్థ అధ్యక్షుల కు, మిగతా మిత్రులందరికీ ఆయన ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

# ధోనీ సూపర్ స్టార్

## లుక్ వెనుక అసలు కారణం ఇదేనా?



టీం ఇండియా మాజీ కెప్టెన్ మహేంద్ర సింగ్ ధోనీ తాజాగా సూపర్ స్టార్ రజినీకాంత్ లుక్ తో సందడి చేశాడు. రెండు రోజుల క్రితం కారు లో ప్రయాణిస్తున్న ధోనీ మీసాలు పెట్టుకుని.. ఖాకీ డ్రస్ వేసుకుని ఉండటంతో అంతా కూడా ఆశ్చర్యం వ్యక్తం చేశారు. ఆ సమయంలో ధోనీ ఏదో షూటింగ్ నిమిత్తం కొత్త లుక్ లోకి మారాడు అనే టాక్ వినిపించింది. ఆ లుక్ రివీల్ అయిన తర్వాత అది సూపర్ స్టార్ రజినీకాంత్ లుక్ అని వెల్లడయ్యింది.తాజాగా ధోనీ ఆ లుక్ లో ఒక వీడియో కూడా వచ్చింది. ఆ వీడియో లో రజినీకాంత్ ను అనుసరిస్తూ ధోనీ మ్యానరిజం ను ప్రదర్శించాడు. దాంతో ఇది ఖచ్చితంగా ఐపీఎల్ యాడ్స్ కోసం చేస్తున్న ప్రయత్నం అంటూ అభిమానులు కామెంట్ చేస్తున్నారు. మరి కొన్ని రోజుల్లో ఐపీఎల్ ప్రారంభం కాబోతుంది. అందుకు సంబంధించిన ఏర్పాట్లు జరుగుతున్నాయి. ఈ సమయంలో ఐపీఎల్ ప్రమోషన్ కోసం ధోనీ రంగంలోకి దిగాడు.తన చెన్నై సూపర్ కింగ్స్ తో పాటు ఐపీఎల్ ను ప్రమోట్ చేయడం కోసం ధోనీ ప్రతి ఏడాది ఒక కమర్షియల్ లో నటించడం మనం చూస్తూనే ఉన్నాం. ఈ సారి సూపర్ స్టార్ రజినీకాంత్ గెటప్ లో కమర్షియల్ లో నటించడంతో అభిమానులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. అంతర్జాతీయ క్రికెట్ నుండి దూరం అయిన ధోనీ ఐపీఎల్ కు కూడా దూరం అవుతాడనే వార్తలు వచ్చాయి.కాని ఈ సీజన్ లో కూడా ధోనీ కొనసాగబోతుంది. అన్ని అనుకున్నట్లుగా జరిగితే ముందు ముందు కూడా ధోనీ క్రికెట్ అభిమానులకు తన ఆటను రుచి చూపించే అవకాశాలు ఉన్నాయని విశ్లేషకులు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. ధోనీ ఇప్పటి వరకు చెన్నై సూపర్ కింగ్స్ కు అద్భుతమైన విజయాలను అందించాడు. కనుక ఈసీజన్ కూడా ఒక అద్భుతమైన సిరీస్ గా చెన్నై కి నిలుస్తుందని అభిమానులు ధీమాతో ఉన్నారు.ఇక ధోనీ అంతర్జాతీయ క్రికెట్ కు దూరం అయిన తర్వాత పలు వ్యాపారలు నిర్వహిస్తున్నారు. వ్యవసాయం మొదలుకుని ఆయన ఎన్నో విభాగాల్లో తన ప్రతిభ ను చూపిస్తూ వస్తున్నాడు.ఈసారి ఐపీఎల్ లో కొత్తగా టీమ్ లు వచ్చిన కారణంగా ఖచ్చితంగా మంచి ఎంటర్ టైన్మెంట్ ను ఈసారి ఐపీఎల్ ఇస్తుందని అంటున్నారు. రెండు గ్రూపులుగా జట్లను విడదీసి మ్యాచ్ లను నిర్వహిస్తున్నారు. ఈసారి మ్యాచ్ లు అన్ని కూడా ఒకే సిటీ లో నిర్వహించబోతున్నారు.

## మాస్ "ఈటి" తెలుగు ట్రైలర్ రిలీజ్ కి టైం ఫిక్స్!




కోలీవుడ్ స్టార్ నటుడు సూర్య హీరోగా యంగ్ అండ్ బ్యూటిఫుల్ హీరోయిన్ ప్రియాంకా అరుళ్ మోహన్ హీరోయిన్ గా నటించిన లేటెస్ట్ చిత్రం "ఈటి"(ఎవరికీ తలవంచడు). దర్శకుడు పాండిరాజ్ తెరకెక్కించిన ఈ చిత్రం పక్కా మాస్ అండ్ ఫ్యామిలీ ఎంటర్టైనర్ గా వస్తుంది. అయితే పాన్ ఇండియా లెవెల్లో రిలీజ్ కి సిద్ధం అవుతున్న ఈ సినిమాపై తెలుగులో కూడా మంచి బజ్ ఉంది. మరి ఇప్పుడు మేకర్స్ ఈ సినిమాపై పవర్ ప్యాకెడ్ అప్డేట్ ని అందించారు.ఈ సినిమా నుంచి తెలుగుకి చెందిన ట్రైలర్ ని రేపు మార్చ్ 2 ఉదయం 11 గంటల 30 నిమిషాలకు రిలీజ్ చేస్తున్నట్టుగా అనౌన్స్ చేశారు. ఇప్పటికే టీజర్ తో ఆకట్టుకున్న సూర్య ట్రైలర్ తో ఎలాంటి ఫీస్ట్ అందిస్తాడో చూడాలి. ఇక ఈ సినిమాకి డి ఇమన్ సంగీతం అందివ్వగా సన్ పిక్చర్స్ వారు నిర్మాణం అందించారు. అలాగే ఈ సినిమాకి గాను తెలుగులో సూర్య నే డబ్బింగ్ చెప్పుకోవడం విశేషం.

# సర్కారు వారి పాట శివరాత్రి స్పెషల్ అదుర్స్





సూపర్ స్టార్ మహేష్ బాబు హీరోగా పరశురామ్ దర్శకత్వంలో రూపొందుతున్న సర్కారు వారి పాట చిత్రీకరణ ముగింపు దశకు వచ్చింది. గత కొన్ని రోజులుగా హైదరాబాద్ లో కీలక సన్నివేశాల చిత్రీకరన జరుపుతున్న విషయం తెల్సిందే.ఇటీవలే ఈ సినిమా నుండి థమన్ స్వరపర్చిన కళావతి పాట విడుదల అయ్యి సినిమా పై అంచనాలు మరింతగా పెంచడం జరిగింది. ఈ సినిమా నుండి మరో పాటను విడుదల చేయబోతున్నట్లుగా ఇటీవలే ప్రకటించారు.నేడు మహా శివ రాత్రి సందర్బంగా సినిమా నుండి కొత్త పోస్టర్ ను విడుదల చేశారు. మహేష్ బాబు యాక్షన్ సన్నివేశంలోని స్టిల్ ను అభిమానుల కోసం యూనిట్ సభ్యులు రిలీజ్ చేశారు. భారీ అంచనాల నడుమ రూపొందుతున్న సర్కారు వారి పాట సినిమా పై అంచనాలు ఆకాశమే హద్దు అన్నట్లుగా ఉన్నాయి. తాజా ఈ పోస్టర్ ను చూస్తుంటే పోకిరిలో మహేష్ ను చూసినట్లుగా ఉందంటూ అభిమానులు కామెంట్స్ చేస్తున్నారు.మహేష్ బాబు కు ఈ సినిమా మరో బ్లాక్ బస్టర్ సక్సెస్ ను ఈ సినిమా ఇవ్వడం ఖాయం అనిపిస్తుంది. మహేష్ బాబు 2020 సంవత్సరంలో సంక్రాంతి కానుకగా సరిలేరు నీకెవ్వరు సినిమా తో ప్రేక్షకుల ముందుకు వచ్చాడు. ఆ ఏడాది సమ్మర్ లోనే మహేష్ తదుపరి సినిమా కన్ఫర్మ్ అయ్యింది. కాని కరోనా వల్ల ఆలస్యం అవుతూ వచ్చింది. మొన్న సంక్రాంతికి ఈసినిమా విడుదల అవ్వాల్సి ఉన్నా కూడా పెద్ద సినిమాల కోసం సైడ్ ఇచ్చారు.ఇప్పుడు ఈ సినిమా ను ఎవరు అడ్డు వచ్చినా ఆపేది లేదు అన్నట్లుగా మే 12వ తారీకున విడుదల చేసేందుకు సిద్ధం అవుతున్నారు. థమన్ పాటలు మరియు బ్యాక్ గ్రౌండ్ స్కోర్ తో ఈ సినిమా స్థాయి మరింత పెరుగుతుందని అభిమానులు ఆసక్తిగా ఎదురు చూస్తున్నారు. వీరిద్దరి కాంబోలో వచ్చిన పలు సినిమాలు మ్యూజికల్ హిట్స్ గా నిలిచాయి. కనుక ఈ సినిమా కూడా ఖచ్చితంగా బ్లాక్ బస్టర్ అవుతుందని అంటున్నారు.థమన్ సంగీత సారథ్యంలో వచ్చిన భీమ్లా నాయక్ తాజాగా ప్రేక్షకుల ముందుకు వచ్చి భారీ విజయాన్ని సొంతం చేసుకుంది. బ్యాక్ గ్రౌండ్ స్కోర్ గురించి తెగ చర్చించుకుంటున్నారు. కనుక సర్కారు వారి పాటకు కూడా అదే స్థాయిలో థమన్ నేపథ్య సంగీతం ను అందిస్తాడని అభిమానులు నమ్మకంతో ఉన్నారు. ప్రస్తుతానికి ఈ పోస్టర్ అభిమానులకు ఆనందం ను కలిగిస్తుంది.


# రామారావు లెక్క తప్పి రవితేజకి భారీగా ముట్టజెప్పాల్సి వచ్చిందా?




మాస్ మహారాజా రవితేజ హీరోగా తాజాగా ప్రేక్షకుల ముందుకు వచ్చిన ఖిలాడి సినిమా బాక్సాఫీస్ వద్ద బొక్క బోర్లా పడింది. ఏమాత్రం ఆకట్టుకోని కథ కథనంతో సినిమా వచ్చిందంటూ రివ్యూలు వచ్చాయి. సినిమా ఫ్లాప్ కు పూర్తిగా దర్శకుడు రమేష్ వర్మ అంటూ టాక్ వచ్చింది. ఖిలాడి వల్ల రవితేజకు వచ్చిన ఇబ్బంది ఏమీ లేదు. బాక్సాఫీస్ వద్ద ఖిలాడి సినిమా నిరాశ పర్చినా కూడా ఆయన ముందు ముందు సినిమాలపై అంచనాలు భారీగా ఉన్నాయి.రవితేజ హీరోగా నటించిన రామారావు ఆన్ డ్యూటీ సినిమా విడుదలకు సిద్దం అవుతోంది. భారీ అంచనాల నడుమ శరత్ మండవ దర్శకత్వంలో ఈ సినిమా రూపొంది. ఈ సినిమా ను చాలా తక్కువ సమయంలోనే పూర్తి చేయాలని మొదటే ప్లాన్ చేశారు. కేవలం 30 వర్కింగ్ డేస్ ను మాత్రమే రవితేజ నుండి అడిగారట. అందుకు గాను 15 కోట్ల పారితోషికం కు కమిట్ అయ్యారు. ఖిలాడి సినిమా కు తీసుకున్న స్థాయి లోనే రామారావు సినిమాకు కూడా రవితేజ తీసుకున్నాడు.కాని రామారావు ఆన్ డ్యూటీ సినిమాకు కాస్త తక్కువ డేట్లతోనే సినిమా పూర్తి అవుతుంది భావించారు. కాని అనుకున్న డేట్ల కంటే మరో వారం రోజులు అదనంగా రవితేజ కేటాయించాల్సి వచ్చిందట. అందుకు గాను నిర్మాత దాదాపుగా రెండున్నర నుండి మూడు కోట్ల వరకు ముట్టజెప్పాడని తెలుస్తోంది. అంటే రవితేజ ఒక్కో కాల్షీట్ కు 40 నుండి 50 లక్షల రూపాయలు పలుకుతుందన్నమాట. రవితేజ వరుస ఫ్లాప్ ల బారిన పడ్డా కూడా ఆయన క్రేజ్ మాత్రం తగ్గలేదు.క్రాక్ సినిమా తర్వాత మళ్లీ అతడి స్థాయి పెరిగింది.. మంచి సినిమా లు ఇస్తాడని అభిమానులు ఆసక్తిగా ఎదురు చూస్తున్నారు. దాంతో రవితేజ తో సినిమాకు నిర్మాతలు భారీ పారితోషికంతో సిద్దం అవుతున్నారు. రవితేజ సినిమా సక్సెస్ అయినా ఫ్లాప్ అయినా కూడా థియేట్రికల్ బిజినెస్ మరియు నాన్ థియేట్రికల్ రైట్స్ ద్వారా భారీ మొత్తం ఆదాయం వస్తుంది. దాంతో నిర్మాతలు విడుదలకు ముందుగానే సేఫ్ అవుతారు. కనుక రవితేజ తో సినిమా లకు మేకర్స్ ఆసక్తిగా ఉన్నారనే టాక్ వినిపిస్తుంది. రామారావు ఆన్ డ్యూటీ సినిమా తక్కువ సమయంలో తక్కువ బడ్జెట్ తో తీయాలని లెక్కలు వేసుకున్న మేకర్స్ లెక్క తప్పడంతో రవితేజ పారితోషికంతో పాటు మేకింగ్ ఖర్చు కూడా పెరిగిందట. దాదాపుగా అయిదు ఆరు కోట్లు అదనంగా ఖర్చు అయ్యిందనే వార్తలు వస్తున్నాయి. అయినా కూడా రామారావు ఆన్ డ్యూటీ ఖచ్చితంగా ప్రతి పైసా ను వెనక్కు రాబట్టి లెక్కలు సరి చేస్తుందనే నమ్మకం వ్యక్తం అవుతోంది. టైటిల్ చాలా క్యాచీగా ఉండటంతో పాటు సినిమా లో రవితేజ పాత్ర ఇతర విషయాలు సినిమా పై అంచనాలు కలిగేలా చేస్తున్నాయి.

# మహేష్ 'మేజర్' కి దిల్ రాజు సైడ్ ఇచ్చేనా? లేదా?




టాలీవుడ్ లో ఈ నెల నుండి మొదలుకుని వరుసగా సినిమాలు మూడు నెలల పాటు బ్యాక్ టు బ్యాక్ విడుదల కాబోతున్నాయి. నిర్మాతలు ముందస్తుగా చర్చించి వారంకు ఒక్కటి చొప్పున విడుదలకు ప్లాన్ చేశారు. కొన్ని సినిమాలు మాత్రం తప్పనిసరి పరిస్థితుల్లో మరో సినిమా తో పోటీ పడాల్సి వస్తుంది. మీడియం బడ్జెట్ సినిమాలు బాక్సాఫీస్ ఫైట్ కు సిద్దం అవుతున్నాయి. అందులో ప్రధానంగా ఎఫ్ 3 మరియు మేజర్ సినిమాలుగా చెప్పుకోవచ్చు.ఈ రెండు సినిమాలు కూడా ఒకే రోజు విడుదల కాబోతున్న నేపథ్యంలో బాక్సాఫీస్ క్లాష్ తప్పదేమో అనిపిస్తుంది. ఈ సమయంలో రెండు సినిమా ల మేకర్స్ మాత్రం చాలా పాజిటివ్ గా మాట్లాడుతున్నారు. ఎఫ్ 3 మరియు మేజర్ రెండు సినిమా లు కూడా డిఫరెంట్ జోనర్ కు చెందినవి. పూర్తిగా ఒకదానితో మరోటి సంబంధం లేదు. కనుక ఏ సినిమా ప్రేక్షకులు ఆ సినిమాకు ఉంటారు. కలెక్షన్స్ విషయంలో ఎలాంటి ఇబ్బంది ఉండదని వారు అంటున్నారు.కనీసం ఓపెనింగ్ కలెక్షన్స్ పై కూడా ప్రభావం ఉండక పోవచ్చు అనే నమ్మకంతో ఉన్నారు. అయితే దిల్ రాజు బ్యానర్ లో రూపొందిన సినిమాలు విడుదలకు సిద్దం అయిన సమయంలో మరో సినిమా విడుదల అవ్వడం అంటే రిస్క్ అంటారు. ఎందుకంటే తెలుగు రాష్ట్రాల్లో మెజార్టీ థియేటర్లు ఆయన మరియు ఆయనకు చెందిన వారి ఆదీనంలో ఉంటాయని అంటారు. తన సినిమాకు సరిపోయిన తర్వాత మాత్రమే థియేటర్లకు ఇతర సినిమాలకు దిల్ రాజు ఇస్తాడని అంటారు.దిల్ రాజు ఇప్పుడు 'మేజర్' సినిమా కు ఏ స్థాయిలో థియేటర్లు ఇచ్చే అవకాశం ఉందని అనేది చర్చనీయాంశంగా మారింది. మహేష్ బాబు సినిమా అయితే ఖచ్చితంగా దిల్ రాజు అందుకు తగ్గ సినిమా ఇచ్చే వాడు. కాని ఆయన నిర్మించిన సినిమా అయినా కూడా మొదటి ప్రియారిటీని తన ఎఫ్ 3 సినిమాకే చూసుకుంటాడు. మెజార్టీ థియేటర్లను తన ఎఫ్ 3కి కేటాయించే అవకాశాలు లేకపోలేదు అంటున్నారు.మేజర్ సినిమా ను పాన్ ఇండియా రేంజ్ లో విడుదల చేయబోతున్నారు. ఇప్పటికే ఉత్తరాదిన ఈ సినిమాకు కాస్త గట్టి పోటీ తప్పదేమో అంటున్నారు. ఈ సమయంలో తెలుగు రాష్ట్రాల్లో కూడా ఎఫ్ 3 నుండి ఎంత కాదన్నా పోటీ మాత్రం తప్పక పోవచ్చు అనే అభిప్రాయం వ్యక్తం అవుతోంది. దిల్ రాజు థియేటర్లను కేటాయించేదాన్ని బట్టి వసూళ్లు ఉంటాయని బాక్సాఫీస్ నిపుణులు అంటున్నారు. మహేష్ బాబు నిర్మాణంలో రూపొందిన మేజర్ సినిమా రియల్ హీరో మేజర్ సందీప్ ఉన్నికృష్ణన్ కథ ఆధారంగా రూపొందిన విషయం తెల్సిందే. అడవి శేషు ఈ సినిమా లో మేజర్ పాత్రలో కనిపించబోతున్నాడు. బాలీవుడ్ లో సోనీ పిక్చర్స్ వారు పోటీ ఉన్నా కూడా భారీగానే రిలీజ్ కు ప్లాన్ చేశారు. ఇక్కడ మహేష్ బాబు ఏమైనా పావులు కదిపి భారీ రిలీజ్ కు ప్లాన్ చేస్తాడేమో చూడాలి. దేశ భక్త మూవీ కనుక మినిమం టాక్ దక్కించుకుంటే ఖచ్చితంగా మంచి వసూళ్లు నమోదు చేసే అవకాశం ఉంటుందని అంటున్నారు.

# ఓటీటీలోకి వచ్చేస్తున్న "రౌడీ బాయ్స్".. తేది ఫిక్స్..!



ప్రముఖ నిర్మాత దిల్ రాజు మేనల్లుడు ఆశిష్ రెడ్డి హీరోగా, అనుపమ పరమేశ్వరన్ హీరోయిన్‌గా శ్రీహర్ష కొనుగంటి దర్శకత్వంలో వచ్చిన చిత్రం "రౌడీ బాయ్స్". కాలేజ్ బేస్డ్ డ్రామాగా తెరకెక్కిన ఈ చిత్రాన్ని శ్రీమతి అనిత సమర్పణలో శ్రీ వెంకటేశ్వర క్రియేషన్స్ బ్యానర్‌పై దిల్‌రాజు, శిరీష్ లు నిర్మించారు. సంక్రాంతి సందర్భంగా జనవరి 14న విడుదలైన ఈ సినిమా ప్రేక్షకుల నుంచి మంచి రెస్పాన్స్ అందుకుంది. అయితే ఇప్పుడు ఈ చిత్రం ఓటీటీ రిలీజ్‌కి సిద్ధమయ్యింది. ప్రముఖ ఓటీటీ ప్లాట్‌ఫామ్ జీ 5లో మార్చి 11 నుంచి స్ట్రీమింగ్ కాబోతుంది. ఇక ఈ చిత్రంలో శ్రీకాంత్ అయ్యంగార్, కార్తీక్ రత్నం, కోమలి ప్రసాద్, రచ్చ రవి కీలక పాత్రలు పోషించగా, దేవి శ్రీ ప్రసాద్ సంగీతాన్ని అందించారు.

"మీరు గౌరవప్రదమైన జీవితాన్ని గడపాలని విశ్వసిస్తే,
మీరు స్వయం సహాయాన్ని నమ్ముతారు, ఇది ఉత్తమ సహాయం"
—డా. బి.ఆర్ అంబేడ్కర్



BUSINESS v/s SOCIAL ENGINEERING

20 సంవత్సరాల స్నేహ గ్రూప్ ప్రయాణం
వ్యాపారమా...? లేక సోషల్ ఇంజనీరింగా...?

మీరే చెప్పండి

BUSSINESS
వ్యాపారం ద్వారా వచ్చే లాభాన్ని పార్ట్నర్స్ గాని డైరెక్టర్ గాని పంచుకోవడాటాన్ని వ్యాపారం (Bussiness) అంటారు

SOCIAL ENGINEERING
సంస్థ నిర్వహించే కార్యకలాపాల ద్వార వచ్చే లాభం మొత్తాన్ని సొసైటీ మార్పు కోసం,పేదల అభివృద్ధి కొరకు,విద్య కొరకు,ఆరోగ్యం కొరకు వాడటాన్ని సోషల్ ఇంజనీరింగ్ అంటారు.

స్నేహ చిట్స్ లో కంపెనీకి వచ్చే లాభాల్ని చారిటీకి వాడుతూ మెంబర్స్‌కు వచ్చే లాభాలను మెంబర్స్‌కు ఇవ్వటం జరుగుతోంది

అంబేడ్కర్ టీవీ నిర్మాణం కొరకు స్నేహ మ్యాక్స్ లో డిపాజిట్ చేసిన వారందరికీ వారికి ఇవ్వాల్సిన ఇంట్రెస్ట్ (Interest)ని ఇచ్చి ఆ డిపాజిట్ ని మెంబర్స్‌కి అప్పులు ఇచ్చి,రికవర్ చేసిన తర్వాత వచ్చే లాభాల మొత్తాన్ని అంబేద్కర్ టీవీ ఛానల్‌ను నడపటానికి వినియోగిస్తున్నాం

అంబేడ్కర్ టీవీ ఛానల్
సామాజిక దృక్పథంతో బహుజన సమస్యలను వెలుగులోకి తీసుకువచ్చి, తద్వారా పరిష్కారమార్గంలోకి తీసుకెళ్లడానికి ప్రయత్నం చేస్తుంది

మహిళలు సాధించిన పురోగతి స్థాయి ద్వారా నేను సమాజ పురోగతిని కొలుస్తాను.
—డా. బి.ఆర్ అంబేడ్కర్

జై పూలే జై భీమ్ జై బహుజన జై భారత్

Printed,Published & Owned by: Sajja Dhananjaya Sarath, Printed & published at Unyted Publications, From H.no: #5+-61,-3, Rajendra Nagar, Seethampet, Visakhapatnam-16 ANDHRAPRADESH, India.
Editor: Sajja Dhananjaya Sarath. RNI:APTEL/2008/25531,Permitted for posting under concession rates of postage, Postal Registration No. VJ/189/2017-19,Email.editor.prajapalana@gmail.com